తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శుక్రవారం
26 సెప్టెంబర్ 2025
పేజీలు : 10


# నత్తనడకన గాంధీ సెంటర్ బ్రిడ్జి పనులు



## పనులు త్వరగా పూర్తి చేయకపోవడంతో ప్రయాణికుల అవస్థలు

**చేర్యాల సెప్టెంబర్ 24 (జనంసాక్షి) :** సిద్దిపేట-జనగామ జాతీయ రహదారి పై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులు గత కొన్ని నెలల నుండి నత్తనడకగా సాగుతూ ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చేర్యాల మండలం కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద నిర్మిస్తున్న బ్రిడ్జి వల్ల చేర్యాల మత్తడి చెరువు నుండి వస్తున్న వరద నీరు బయటకు వెళ్లకుండా షాపుల వద్ద నీరు పేరుకపోతుండడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. పండగ సమయంలో వ్యాపారం సరిగ్గా లేక షాప్ కిరాయిలు కట్టలేక రోడ్డు ప్రభావంతో ఇబ్బంది పడుతున్నారు.

త్వరగా బ్రిడ్జి పనులు చేయించాలని జిల్లా అధికారులను మండల స్థాయి అధికారులకు ఎన్ని సార్లు మొర పెట్టుకున్న ఆలకించేవార లేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి కాంట్రాక్టర్ పై ఒత్తిడి తీసుకువచ్చి బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు.



## నేటి నుండే మద్యం దుకాణాల వేలం దరఖాస్తులు స్వీకరణ

**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 25 (జనం సాక్షి)**

2025-27 సంవత్సరానికి గాను జిల్లాలో గల 34 మద్యం దుకాణాల వేలం కొరకు ఈనెల 26న నుండి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు. గురువారం కలెక్టర్ కార్యాల యంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత అధికారుల సమక్షంలో మద్యం దుకాణాల రిజర్వేషన్ ప్రక్రియను లాటరీ పద్ధతిలో ఎస్సీ లకు - 06, గౌడ కులస్తులకు - 05, మద్యం షాపులను కేటాయించడం జరిగిందనీ, ఇందులో గౌడ కులస్తులకు గద్వాల మున్సిపాలిటీ షాప్ నెంబర్. 4,8 అయిజ మున్సిపాలిటీ షాప్ నెంబర్ 3,మల్దకల్ గ్రామం షాప్ నంబర్ 2,ఎర్రవల్లి గ్రామం షాప్ నంబర్ 1 కాగా ఎస్సీలకు గద్వాల మున్సిపాలిటీ షాప్ నెంబర్ 7,అయిజ మున్సిపాలిటీ షాప్ నెంబర్ 1, 2 మల్దకల్ షాప్ నెంబర్ 1, వడ్డేపల్లి షాప్ నెంబర్ 2, మానవపాడు షాప్ నంబర్ 2 కేటాయించగా మిగిలిన 23 షాపులను ఓపెన్‌గా నిర్ధారించడం జరిగింది. మద్యం షాపుల ఓపెన్ యాక్షన్‌లో పాల్గొనదలచిన వారు ఈ నెల 26 నుండి అక్టోబర్ 18 వ తేదీ వరకు ఎక్సైజ్ కార్యాలయంలో దరఖాస్తులతో పాటు నిర్ధారించిన రుస ుము రూ. 3 లక్షల డిడి ని అందజేయాల్సి ఉంటుందన్నారు. ఏ4 మద్యం దుకా ణాలు మంజూరైన వారు డిసెంబర్ ఒకటవ తేదీ నుండి తమ షాపులను ప్రారంభించుకోవాల్సి ఉంటుంద న్నారు. గద్వాల నియోజకవర్గానికి 21, అలంపూర్‌కు 13 చొప్పున మద్యం దుకా ణాలు ఉన్నాయని తెలిపారు. జిల్లా ఎక్సైజ్ అధికారి విజయభాస్కర్ రెడ్డి,సీఐ గణపతిరెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారిని నుషిత, బిసి సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా ఎక్సైజ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తొమ్మిది లీటర్ల సారా పట్టివేత

**మొగుడంపల్లి, సెప్టెంబర్ 25(జనం సాక్షి):**


ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన తనిఖీల్లో నాటుసారా తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి బైక్ సీజ్ చేశారు. ఈ ఘటన మొగుడంపల్లి మండలంలోని జాడి మల్కాపూర్ మార్గ మధ్యలో అక్రమంగా తరలిస్తున్న 9 లీటర్లు పట్టుకొని, అక్రమంగా నాటుసారా తరలి స్తున్న పాండు చౌహాన్ ను అరెస్ట్ చేసి అతని నుండి బైక్ ను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు.



## నూతన వ్యవసాయ మార్కెట్ యార్డ్ మంజూరు

నెరవేరిన వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ల కల
ప్రత్యేక దృష్టి సారించిన శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి





**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 25 జనంసాక్షి :** గోపాల్పేట, రేవల్లి,ఏదుల నూతన వ్యవసాయ మార్కెట్ యార్డ్ నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇస్తూ జీవో 112 జారీ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పెరుగుతున్న వ్యవసాయం, పంటల దిగుబడులను, అన్నదాతల రవాణా ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వనపర్తి నియోజకవర్గ పరిధిలో కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డు నిర్మాణం కోసం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అభ్యర్థన మేరకు సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం గోపాల్పేట, రేవల్లి, ఏదుల మండలాలకు సంబంధించి నూతన వ్యవసాయ మార్కెట్ యార్డ్ నిర్మాణానికి ప్రభుత్వ అనుమతులు జారీ చేసింది. ఈ మార్కెట్ యార్డ్ నిర్మాణంతో గోపాల్పేట, రేవల్లి, ఏదుల మండలంలోని అన్నదాతల ఇబ్బందులు తీరనున్నా యి. త్వరలోనే రిజర్వేషన్స్ ప్రాతిపాదికన ఈ మార్కెట్ యార్డుకు సంబంధించిన కమిటీనీ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ మార్కెట్ యార్డ్ నిర్మాణానికి సంబంధించి అనుమతులు జారీ చేసేందుకు సహకరించిన ఇంచార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ ,జిల్లా మంత్రులు వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవికి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## జమ్ములమ్మ సేవలో ఎంపీ డీకే అరుణ



**మల్దకల్ సెప్టెంబర్ 25 (జనంసాక్షి)** జోగులాంబ గద్వాల్ జిల్లాలోని ప్రముఖ జములమ్మ, పరుశ రామ స్వామి ఆలయంలో మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ పూజలు చేశారు. దేవి శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగాశాఖంబారి రూపంలో దర్శనం ఇచ్చిన జమ్ములమ్మ అమ్మవారిని దర్శించుకు న్నారు. ఎంపికి మంగళ వాయిధ్యాలు, పూర్ణ కుంభంతో సాధర స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసిన ఈవోపురేందేర్, ఆలయ అర్చకులు సాధారంగా స్వాగతం పలికారు. అనంతరం గద్వాల జములమ్మ ఆలయ ఆవరణలో ఎంపీ అరుణమ్మ ఆధ్వర్యంలో సేవాపక్వాడ స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం ఆలయ ఆవరణలో పార్టీ ముఖ్య నేతలతో కలిసి మొక్కలు నాటిన ఎంపీ డీకే అరుణ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రావ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు బండల వెంకట రాములు, అక్కల రమదేవి,గద్వాల పోటీ చేసిన అభ్యర్థి బలిగేర శివారెడ్డి,జిల్లా బిజెవైఎం అధ్యక్షుడు మీర్జాపురం వెంకటేశ్వర రెడ్డి,జిల్లా ఓబీసీ మోర్చ అధ్యక్షుడు దాస్,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ, మాజీ కౌన్సిలర్ గుర్రం నరసింహులు, మండల అధ్యక్షుడు శ్రీను వాసులు,బిజెపి సీనియర్ నాయకులు చిత్తారి కిరణ్,అనిల్ ,రఘు గౌడ్,అశోక్, రాజు,తదితరులు ఉన్నారు.

# తనయ కోసం రంగంలోకి తండ్రి

- స్థానికమే లక్ష్యంగా బరిలోకి...తనయ
- మునిపల్లి జడ్పీటిసి అభ్యర్థిగా త్రిష దామోదర్..?
- జడ్పీ ఛైర్‌పర్సన్ పీఠం పై గురి



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 25 (జనం సాక్షి):** తనయ రాజకీయ అరంగ్రేటం కోసం తండ్రి రంగంలోకి దిగారు. తన గుర్తింపుకు చిహ్నంగా కూతురిని మార్చేందుకు ప్రణాళికలు రూపొందించారు. అందులో భాగంగానే స్థానిక సంస్థల ఎన్ని కలను లక్ష్యంగా మల్చుకొని బరిలోకి నిలపేందుకు పావులు కదిపారు. సంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ పదవి ఎస్సీ రిజర్వు అయినట్లు సమా చారం. దీంతో మునిపల్లి జెడ్పీటిసి కూడా ఎస్సీ రిజర్వు అయినట్లు తెలుస్తోంది. దీంతో జెడ్పీటిసి అభ్యర్థిగా త్రిష దామోదర్ ను పోటీ చేయించి సంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ పదవి దక్కించు కోవడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నట్లు సమా చారం. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆందోల్ నియోజక వర్గం నుంచి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కూతురు త్రిష అన్నీ తానై నియోజక వర్గంలో తిరుగుతూ దామోదర్ గెలుపులో మిగతా 9లో..

## 29న ఉచిత కంటి ఆపరేషన్

**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 25 (జనంసాక్షి):**



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ,జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ వారి ఆధ్వర్యంలో ఈనెల 29న సోమవారం నాడు ఉదయం 9నుండి 11.30గంటల వరకు ఉచిత కంటి చికిత్స శిబిరము నిర్వహిస్తున్నట్లు నాగర్ కర్నూల్ ఆప్తాల్మిక్ అధికారి కొట్ర బాలాజీ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బస్ స్టాండ్ పక్కన, పాత కలెక్టరేట్ భవనంలోని గది నెంబర్ 102లో కంటి శిబిరం ఉదయం 9నుండి 11.30గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిబిరంలో రోగులకు ప్రత్యేక కంటి పరీక్షలు, సాధారణ పరీక్షలు నిర్వహించి, అందులో అవసరమైన వారికి, క్యాటరాక్టు పొర గల వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు మహబూబ్ నగర్ ఏనుగొండ లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రిలో నిర్వహించ నున్నట్లు తెలిపారు. రోగులకు ప్రత్యేక అంబులెన్స్ ద్వార ఏనుగొండకు పంపనున్నట్లు తెలిపారు. రోగులు ముందుగా బి.పి,షుగర్ పరీక్షలు చేసుక్కొని రిపోర్టు వెంట తెచ్చుకోవాలని తెలిపారు. ఈ ప్రాంత రోగులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ కార్డు, ఏదేని గుర్తింపు కార్డు అయన జిరాక్స్ కాపీ, ఫోన్ నెంబర్ ని తమ వెంట తెచ్చుకోవాలని తెలిపారు. వివరాలకు 9440876556, 7386940480 లో సంప్రదించాలన్నారు

## లియాఫీ ఆర్థికసాయం



**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 25(జనంసాక్షి)**

ఎల్ఐసి ఏజెంట్ల సమస్యలు పరిష్కరించడం కోసమే ఏజెంట్ల యూనియన్ లియాఫీ ఉందని నాగర్ కర్నూల్ ప్రెసిడెంట్ కుకుడాల వెంకటస్వామి అన్నారు. గురువారము తూడుకుర్తి గ్రామంలో మరణించిన సి. వెంకట రాజు ఏజెంట నివాసం దగ్గరికి వెళ్లి ఏజెంట్ కుటుంబాన్ని పరామర్శించి హైదరాబాద్ డివిజన్ పెద్దలు మంజూరు చేసిన 25 వేల రూపాయల ఆర్థిక సహాయము అందించినారు. అదేవిధంగా ఏజెన్సీ యాక్టివ్ లో ఉన్న ప్రతి ఏజెంట్ మిత్రులు తప్పకుండా 500 రూపాయలు చెల్లించి ప్రతి ఏజెంట్ మిత్రుడు లియాఫీ సభ్యత్వము తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఎల్ఐసి ఏజెంట్ జెమిని సురేష్, సెక్రెటరీ ఎం.స్వామి, కోశాధి కారి డి. జంగి రెడ్డి, డివిజన్ సభ్యుడు బాదం శ్రీనివాసులు, సలహాదారులు జి. సుధాకర్ రావు, కె. హనుమంత్ రెడ్డి, కె. సురేందర్ గౌడ్ పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**ఉర్కొండ సెప్టెంబర్ 25, (జనం సాక్షి)**

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మరణించిన సంఘటన మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. ఎస్సై కృష్ణ దేవ తెలిపిన వివరాల ప్రకారం నాగర్ కర్నూల్ జిల్లా ఉరుకొండ మండలకేంద్రంలోని జడ్చర్ల– కోదాడ జాతీయ రహదారిపై ముచ్చర్ల పల్లి – ఉర్కొండ మధ్య హోటల్ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో రాచాలపల్లి గ్రామపంచాయతీలోని కళ్యా తండాకు చెందిన పత్లవత్ శ్రీను నాయక్ (46 ) తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కృష్ణదేవ తెలియజేశారు.



# ఫుట్‌బాల్ క్రీడకు పూర్వవైభవం తీసుకువస్తా..

**మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

### అట్టహాసంగా రాష్ట్ర ఛాంపియన్ షిప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ ప్రారంభం




**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 25 (జనం సాక్షి):**

ఫుట్ బాల్ క్రీడకు పూర్వవైభవం తీసుకువస్తామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో తెలంగాణ రాష్ట్ర ఛాంపియన్‌షిప్ 11వ ఇంటర్ డిస్ట్రిక్ట్ సీనియర్ పురుషుల ఫుట్ బాల్ టోర్నమెంట్‌ను ప్రారంభిం చారు. క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకుని ఫుట్ బాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. క్రీడలు దైనందిన జీవితంలో మనకు భాగం కావాలని, క్రీడాకారులు అందరూ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని.. వారికి అవసరమైన అన్ని రకాల సౌకర్యాలను అందిస్తామని హామీ ఇచ్చారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని క్రీడా మైదానం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం 16 కోట్ల రూపాయలను ఇప్పటికే మంజూరు చేసిందన్నారు. గతంలో ఎంతో మంది ఫుట్ బాల్ క్రీడాకారులు మన దేశం తరుపున ఆడి రాణించారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్ర మంలో ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్. పి. వెంకటేష్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, రాష్ట్ర ఫుట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి ఫల్గున, జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**25 రోజుల్లో రూ. 7లక్షల ఎల్ఓసి మంజూరు చేయించిన ఎమ్మెల్యే**

**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 25 జనంసాక్షి :** వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. గత నెల రోజుల క్రితం వనపర్తి పట్టణం రాయి గడ్డలోని నందమోని బాలరాజు కుమార్తె రేవతి వివాహానికి హాజరయ్యారు. ఈ సమయంలో పెళ్లి కుమార్తె రేవతి పుట్టుక నుంచి డెఫ్ అండ్ డెం బాధితురాలు అని తెలుసుకున్నా ఆయన మనస్సు చెల్లించిపోయింది. తాను మాట్లాడే మాటలు వినలేకపోయినా ఆ పెళ్లికూతురుకు తన వంతు సహాయంగా ఆమెకు కావలసిన మిషన్ను ఎంత విలువైన సరే ఇప్పిస్తానని మాట ఇచ్చారు. అందుకు అనుగుణంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న ఎమ్మెల్యే కేవలం నెల రోజుల్లో అత్యాధునిక "కాక్లేర్ ఇంప్లాంట్" మిషన్ కు సంబంధించి రూ.7లక్షల విలువైన ఎల్ఓసి నీ మంజూరు చేయిం చారు. కుటుంబ సభ్యులు మంత్రి దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యే మేఘారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.




CHIEF MINISTER'S OFFICE

# పేదలకు నాణ్యమైన వైద్యం : ఎమ్మెల్యే యెన్నం

**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 25(జనం సాక్షి):**




విద్యలో మహబూబ్ నగర్ జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేసి సఫలీకృతమయ్యామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గత 20 నెలలుగా తాము చేసిన కృషి వల్ల జిల్లాకు అనేక విద్యా సంస్థలు మంజూరు అయ్యాయన్నారు. ఇప్పుడు పేద ప్రజలకు వైద్యం అందించేందుకు ప్రణాళికలను రూపొందించి చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయం లో మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నామని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఎన్నో ఏళ్ల నుంచి అందుబాటులో లేని ఎంఆర్ఐ క్యాథ్ ల్యాబ్ ఇన్స్ట్రుమెంట్స్ కోసం ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి మంజూరు చేయించినట్లు తెలిపారు. అందుకు గాను వాటి ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.18 కోట్ల 76 లక్షల మంజూరు చేస్తూ జిఓను జారి చేసిందన్నారు. విద్య ప్రాధాన్యతపై ప్రజల్లో కూడా అవగాహన కల్పించామని.. ఇక వైద్యం దృష్టి సారిస్తామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చే పేద ప్రజలకు నిజాయితీ, చిత్తశుద్ధితో నాణ్యమైన వైద్యం అందించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు.

**మహబూబ్ నగర్ పట్టణంలో రైల్వే ఓవర్ బ్రిడ్జిలు**

రెండు రోజుల క్రితం గౌరవ మహబూబ్ నగర్ ఎంపి డికె అరుణతో కలిసి డిల్లీలో కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్నని కలిసి రైల్వే ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని కోరామన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో మూడు లక్షల జనాభా దాటిందని, నగరంలో రైల్వే ఓవర్ బ్రిడ్జిలు లేకపోవడం వల్ల నగరంలో ట్రాఫిక్ రద్దీగా ఉందని దానివలన అన్ని రంగాల్లో ఉండే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకుపోగా మహబూబ్ నగర్ నగరం లోని టిడి గుట్ట, తిమ్మసాన్ పల్లి, బోయపల్లి గేట్ రైల్వే గేటు వద్ద రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిలను 100% కేంద్ర ప్రభుత్వ నిధులతో త్వరితగతిన పూర్తి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో దసరా నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ పండగ

**- జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు**

**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 2 (జనం సాక్షి)**



పోలీస్ అధికారులతో నిర్వహించిన నెల వారి సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు దసరా నవరాత్రి ఉత్సవాలు,బతుకమ్మ ప్రోగ్రామ్స్ జరుగుతున్న క్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,దసరా పండగను ప్రజలు మంచి వాతావరణంలో జరుపుకోవడానికి అన్ని రకాల భద్రత చర్యలను తీసుకోవాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు పోలీస్ అధికారులను ఆదేశించారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలోనీ సమావేశ హాల్ నందు జిల్లా ఎస్పీ గురువారం పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నెలలో జిల్లాలో పోలీస్ స్టేషన్ ల వారీగా నమోదు అయిన కేసుల వివరాలు,ఆయా కేసులలో అధికారులు చెందించిన పురోగతిని పరిశీలించారు. నేర సమీక్షాసమావేశంలో భాగంగా దసరా నవరాత్రి, బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకుని, జిల్లాలో శాంతిభద్రతల పర్యవేక్షణపై సమీక్షించారు. అనంతరం పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించి, వాటికి గల కారణాలను తెలుసుకుని త్వరగా పూర్తి చేయాలని అన్నారు.గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా, పి.డి.ఎస్. బియ్యం అక్రమ రవాణా, పేకాట స్థావరాలను గుర్తించి వాటిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతితో ఇందిరమ్మ గృహ పథకానికి వచ్చే ఇసుక రవాణాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. గంజాయి, ఇతర మారక ద్రావ్యాల నిర్మూలనలో భాగంగా స్థానిక పాఠశాలలు, కళాశాలల్లో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామలలో చిన్న చిన్న గొడవలు అయినప్పుడు వెంటనే తగు చర్యలు తీసుకోవడం ద్వారా వాటి పలితంగా జరిగే పెద్ద నేరాలను జరుగకుండా ఆపగలగవచ్చు అని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ కె. శంకర్,డి.ఎస్పీ. వై. మొగిలయ్య, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ ఆర్. రవి, పి.సి.ఆర్. ఇన్స్పెక్టర్ వి. సంపత్, అలంపూర్, గద్వాల్ సీఐలు రవి బాబు, టంగటూరి శ్రీను, జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు, ఐటీ, అధికారులు పాల్గొన్నారు.

## పోటీలో లేని పార్టీల తొలగింపు : కలెక్టర్



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 25(జనం సాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లాలోని నిష్క్రియ రాజకీయ పార్టీలను రిజిస్టర్ పార్టీల జాబితా నుండి తొలగించాలని ప్రతిపాదిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. జై మహాభారత్ పార్టీ గత 6 సంవత్సరాలుగా లోక్‌సభ,రాష్ట్ర శాసనసభ, ఉప ఎన్నికల్లో పోటీ చేయకపోవడంతో ప్రజా ప్రాతినిధ్య చట్టం సెక్షన్ 20ఎ ప్రకారం ఆ పార్టీ ఇక పనిచేయడం లేదని ఆయన పేర్కొన్నారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 29ఎ ఆర్టికల్ 324 ప్రకారం ఎన్నికల కమిషన్ తన అధికారాలను వినియోగించి ఆ పార్టీని రిజిస్టర్ పార్టీల జాబితా నుండి తొలగించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు లేదా ప్రధాన కార్యదర్శి తమ అభ్యంతరాలను ఈనెల 29వ తేదీ లోపు తెలంగాణ ముఖ్య ఎన్నికల అధికారికి సమర్పించాలని సూచించారు. అక్టోబర్ 8వ తేదీన విచారణ జరగనుందని, ఆ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు లేదా ప్రధాన కార్యదర్శి తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. తగిన సమాధానం ఇవ్వని పక్షంలో పార్టీకి ఎటువంటి అభ్యంతరాలు లేవని భావించి, ఎన్నికల కమిషన్ ఆ పార్టీని రిజిస్టర్ పార్టీల జాబితా నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేస్తుందని కలెక్టర్ సంతోష్ స్పష్టం చేశారు.

## సెలవుల్లో పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**



**వనపర్తి బ్యూరో సెప్టెంబర్25 జనంసాక్షి :** విద్యార్థులు భవిష్యత్తు భారతావనికి వారె పునాదులని, వారిని కంటికి రెప్పలాగా కాపాడుకోవలసిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని ప్రతి సంవత్సరం దసరా సెలవులలో ఎంతో మంది అమాయక విద్యార్థులు ఆకారణంగా ప్రాణాలు పోగొట్టుకొని కన్నా వారికీ కడుపుకోత మిగిలిస్తున్నారని కావున తల్లిదండ్రులు తమ పిల్లల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా రావుల గిరిధర్ అన్నారు. పండుగ వేళల్లో పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారు, ఎవరితో తిరుగుతున్నారు అన్న విషయాలను తల్లిదండ్రులు క్రమం తప్పకుండా గమనించాలని పలు సూచనలు చేశారు.



## గురుకుల ఉద్యోగాలు తదుపరి మెరిట్ అభ్యర్థులతో భర్తీ చేయాలి


**మక్తల్, సెప్టెంబర్ 25 (జనంసాక్షి)**

గురుకుల ఉద్యోగాలు తదుపరి మెరిట్ అభ్యర్థులతో భర్తీ చేయాలని హెచ్.నర్సింహా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ గురుకుల నియామక సంస్థ 2023 లో వివిధ గురుకులాలలో ఉపాధ్యాయ, వివిధ ఉద్యోగాల కోసం ప్రకటించిన నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగాల భర్తీ అవరోహణ క్రమంలో భర్తీ చేయకపోవడం వలన ఒకొక్క అభ్యర్థి ఉద్యోగం వస్తుందో రాదో అని మొదట భర్తీ చేసిన ఉద్యోగంలో చేరారు. ఆతర్వాత దానికన్నా పెద్ద ఉద్యోగం వస్తే దానికి వెళ్లారు. ఇలా చేయడం వలన ఒక అభ్యర్థి రెండు లేదా అంతకంటే ఎక్కువ ఉద్యోగాలను వెళ్ళి సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసుకొని అందులో ఏది పెద్ద పోస్ట్ ఉంటే దానిలో జాయిన్ కావడం వలన సుమారు 2500 పోస్టులు బ్యాక్ లాగ్ అయ్యాయి. రాష్ట్ర హైకోర్టు లో 600 మంది అభ్యర్థులు తదుపరి మెరిట్ అభ్యర్థులతో భర్తీ చేయాలి అని పిటిషన్ వేశారు. నిన్న హైకోర్టు కూడా తదుపరి గురుకుల ఉద్యోగాలు పిటిషనర్ అభ్యర్థులతో భర్తీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. కేవలం పిటిషనర్ తో భర్తీ చేస్తే మెరిట్ అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని, కావున 1:2 లో సర్టిఫికెట్ వెరిఫికేషన్ అయిన మొత్తం అభ్యర్థుల్లో తదుపరి మెరిట్ అభ్యర్థులతో ఉద్యోగాలు భర్తీ చేయాలని 1:2 గురుకుల ఉపాధ్యాయ సర్టిఫికెట్ వెరిఫికేషన్ అయిన అభ్యర్థి హెచ్.నర్సింహా, డీఎడ్, బీఎడ్, విద్యావంతులు దొరోల్ల కృష్ణయ్య, సూర్య కాంతం, ఉప్పు ఆంజనేయులు తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## జవహర్ నవోదయ విద్యాలయం ప్రవేశాల నోటిఫికేషన్

**- జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ భాస్కర కుమార్**

**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 25 (జనం సాక్షి) :** 2026-27 సంవత్సరానికి జవహర్ నవోదయ విద్యాలయం, వట్టెం,నాగర్‌కర్నూలు జిల్లాలో 9వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో లెటరల్ ఎంట్రీ ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల చేసినట్లు పి.ఎం. స్కూల్ జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ భాస్కర కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు 07 అక్టోబర్ 2025 లోపు ఆన్‌లైన్ వెబ్‌సైట్ https:// cbseitms.nic.in/2025/ nvsxiద్వారా దరఖాస్తులు చేసుకోవాలని, లెటరల్ ఎంట్రీ సెలెక్షన్ టెస్ట్ 07 ఫిబ్రవరి 2026 న నిర్వహించబడుతుందనీ తెలిపారు.



## పలు శుభకార్యాలయాల్లో ఎమ్మెల్యే తూడి

**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 25 జనంసాక్షి**

వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గురువారం పలు శుభకార్యాలకు హాజరయ్యారు. ఐదు మంది యువకులు కలిసి వనపర్తి పట్టణంలోని టీచర్స్ కాలనీ మెయిన్ రోడ్డుపై ఏర్పాటు చేసుకున్న స్కూటీల విక్రయ షోరూంను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నం చేస్తూనే ఇలాంటి స్వయం ఉపాధి అవకాశాలను అందుపుచ్చుకున్న యువకులను అభినందించారు. సమిష్టిగా ఏర్పాటు చేసుకున్న ఈ షోరూం వలన ఈ యువకుల భవిష్యత్తు బాగుంటుందని పేర్కొన్నారు.అనంతరం పట్టణంలోని గార్డెన్‌లో పెద్దమందడి మండలానికి చెందిన మహమ్మద్ అలీ కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం చిట్యాలలో గల ఓ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన రేవల్లి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పర్వతాలు మనమడి డోలారోహణ కార్యక్రమాన్ని హాజరైన చిన్నారిని మౌనిక, అనూప్ కుమార్‌లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి



**ఉర్కొండ సెప్టెంబర్ 25, (జనం సాక్షి)**

ఊరుకొండ మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ నెంబర్ లక్ష్మారెడ్డి, మాజీ అధ్యక్షులు ఆంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శిపరశురాం తదితరులు పాల్గొన్నారు.

## మద్యం షాప్‌ల రిజర్వేషన్‌ల డ్రా తీసిన కలెక్టర్

**సిద్దిపేట బ్యూరో (జనంసాక్షి) :** జిల్లాలో మద్యం షాపుల నిర్వహణకు ఎస్సీ మరియు బిసి గౌడ కులస్తుల రిజర్వేషన్ ఎంపిక కొరకు గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హల్‌లో జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆధ్వర్యంలో వీడియోగ్రఫీ మధ్య జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ, బీసీ అభివృద్ధి శాఖల అధికారుల సమక్షంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ వారు డ్రా నిర్వహించారు.జిల్లాలో మొత్తం 93 మద్యం దుకాణాలు ఉండగా వాటిలో 9 ఎస్సీ సామాజిక వర్గానికి మరియు 16 గౌడ కులాలకు లాటరీ ద్వారా షాపులను ఎంపిక చేసి వాటి ఆమోదానికి రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కమిషనర్ కు పంపిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటిండెంట్ శ్రీనివాసమూర్తి, జిల్లా ఎస్సీ అభివృద్ధిశాఖ అధికారి కవిత, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి సయ్యద్ రఫీ ఎక్సైజ్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## మానవత్వం చాటుకున్న జవాన్, స్కై ఫై సంస్థ

**నంగునూరు,సెప్టెంబర్ 25(జనం సాక్షి)**
ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన నర్మేట గ్రామంలో సోలార్ ప్లాంట్‌లో జవాన్ గార్డింగ్ సర్వీసెస్ సంస్థ తరఫున సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేస్తున్న విజ్జగిరి లక్ష్మయ్య వారి కుటుంబానికి జవాన్, స్కై ఫ్రై సంస్థ ఉద్యోగులు ఆర్థికసాయం చేసి మానవత్వం చాటుకున్నారు. గురువారం వారు పరామర్శించి జవాన్, స్కై ఫ్రై సంస్థ ఉద్యోగులు అందరూ కలిసి రూ.21000/- ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ మేనేజర్ బెదురు నర్సింలు స్కై ఫ్రై ఇన్చార్జి శివగారు,నర్సింలు,మధు,హను, నాగరాజు సాయి, వేణు, సంతోష్ కర్ణకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిపాల్ రెడ్డికి మాతృవియోగం

**- పరామర్శించిన మైనంపల్లి హనుమంతరావు**



**తూప్రాన్ సెప్టెంబర్ 25( జనం సాక్షి):**
రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల మహిపాల్ రెడ్డి తల్లి చిటుకుల లక్ష్మి ఆకస్మిక మరణం చెందడం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు నివాళులు అర్పించారు. మైపాల్ రెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బుధవారం మధ్యాహ్నం మండల కేంద్రమైన మనోహరాబాద్ అంత్యక్రియలకు మైనంపల్లి హాజరై నివాళులర్పించారు. చిట్కుల లక్ష్మి మనోహర్ బాద్ మాజీ సర్పంచ్ చిక్కుల రాంరెడ్డి భార్య వారికి ఇద్దరు కుమారులు వెంకట్ రెడ్డి మహిపాల్ రెడ్డి ఆమె మృతి పట్ల పలువురు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మండల నాయకులు జావిద్ పాషా పి ఎ సి ఎస్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి ఉప సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు ధర్మేందర్ నాయిని యాదగిరి తూప్రాన్ మనోహరాబాద్ నుంచి నాయకులు సంతాపం ప్రకటించారు.

## ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

**- డీఎస్పీ ప్రసన్న కుమార్**



**అల్లాదుర్గం సెప్టెంబర్ 25 (జనంసాక్షి)**
పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని డీఎస్పీ ప్రసన్న కుమార్ అన్నారు. గురువారం అల్లాదుర్గం పోలీస్ స్టేషన్ సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను డీఎస్పీ పరిశీలించి తగు సూచనలు చేశారు. దొంగతనాలను అరికట్టాలని, నేరాలను తొందరగా పరిష్కరించాలని, ఆక్సిడెంట్ల జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిఐ రేణుక రెడ్డి, ఎస్సై శంకర్ ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# తెలంగాణ అస్తిత్వానికి సంస్కృతికి ప్రతీక బతుకమ్మ





**సంగారెడ్డి, సెప్టెంబర్ 25( జనం సాక్షి)**
బతుకమ్మ కేవలం పండుగ మాత్రమే కాదు తెలంగాణ అస్తిత్వానికి సంస్కృతికి ప్రతీకగా నిలిచిందని, మహిళల సామాజిక కలయికను ప్రోత్సహిస్తుందని జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన అటుకుల బతుకమ్మ ఉత్సవాలు అట్టహాసంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై, పూలతో అలంకరించి గౌరమ్మకు పూజలు చేసి అటుకుల బతుకమ్మ సంబురాలను ప్రారంభించారు .రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోన్న బతుకమ్మ వేడుకలు, పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో ఘ నంగా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడారు. డిప్యూటీ జెడ్పిసిఓ స్వప్న, డిపిఓ సాయిబాబా,కలెక్టరేట్ హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ విజయలక్ష్మి, పంచాయతీ రాజ్ శాఖ మహిళా ఉద్యోగులు, చిన్నారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

**గద్వాల జిల్లా కలెక్టరేట్‌లో బతుకమ్మ వేడుకలు**



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 25 (జనం సాక్షి)**
జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ బతుకమ్మ ఆడుతూ పండుగ సంబరాలకు వెలుగుజ్యోతి నింపారు. బతుకమ్మ పండుగ తెలంగాణ రాష్ట్ర ప్రత్యేకతను, మన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబిస్తుందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. ఐ.డి.ఓ.సి ఆవరణలో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ గౌరీమాత పూజ నిర్వహించి,బతుకమ్మ



వేడుకలను అధికారులతో కలిసి ప్రారంభించారు. మహిళా అధికారులు సంతోషంగా బతుకమ్మలను చేతబెట్టుకుని కలెక్టరేట్ కార్యాలయం నుండి తేరుమైదాన్‌కు వెళ్ళడం జరిగింది. జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగరావు, ఆర్.డి.ఓ అలివేలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మహిళ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందూరు ఇంజనీరింగ్ కాలేజీలో బతుకమ్మ సందడి



**సిద్దిపేట బ్యూరో, (జనంసాక్షి)**
నిత్యం కంప్యూటర్లతో కుస్తీ పట్టే ఇంజినీరింగ్ విద్యార్థినిలు బతుకమ్మ ఆటా పాటలతో హోరెత్తించారు. కోలాటం ఆడుతూ సందడి చేశారు. ఆధునిక వస్త్రధారణపై మక్కువ చూపే యువతులు సాంప్రదాయ దుస్తుల్లో తళుక్కుమన్నారు. ఇందూరు ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం నిర్వహించిన బతుకమ్మ వేడుక ఉత్సాహ భరిత వాతావరణంలో కొనసాగింది. విద్యార్థినిలు చీరెలు, పరికిణీలు ధరించి తెలంగాణ సాంప్రదాయానికి పెద్దపీట వేస్తూ ఇందూరు కళాశాలలో విద్యార్థినులు బతుకమ్మ వేడుకలో మునిగితేలారు. ప్రిన్సిపాల్ డాక్టర్ విపి రాజు మాట్లాడుతూ వివిధ రకాల చెట్ల, పువ్వులతో పూజించుట సాంప్రదాయం తెలంగాణలోనే




కలదు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ విపి రాజు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బెనర్జీ, పి ఆర్ ఓ బొడ్డు రఘు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ బి. జయ శ్రీ, చైతన్య, కిరణ్మై, మానస, శ్రీలత, అపర్ణ, చైతన్య భవాని, ప్రియాంక, త్రివేణి వివిధ డిపార్ట్మెంట్ హెచ్వోడీస్, టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ మెంబర్స్, బీటెక్, డిప్లొమా ఎంబీఏ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**ఉజ్వల జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు**

**సదాశివపేట సెప్టెంబర్ 25(జనం సాక్షి)**
మండల కేంద్రంలోని ఉజ్వల జూనియర్ కళాశాలలో గురువారం ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులను ధరించి రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి, పూజలు నిర్వహించారు. బతుకమ్మ చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ, నృత్యాలు చేశారు. దీంతో కళాశాల ప్రాంగణం పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కూచి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను వివరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ అమరేందర్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




## బతుకమ్మ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

**జడ్చర్ల, సెప్టెంబర్ 25 (జనంసాక్షి):** శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిర్వహించే బతుకమ్మ పండుగ సందర్భంగా బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు నల్లకుంట మినీ ట్యాంక్ బండ్ లో నిమజ్జన ఏర్పాట్లను గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత కమిషనర్ లక్ష్మారెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి తన స్వంత నిధులతో గతంలో ఎన్నడూ లేని విధంగా పట్టణంలో విద్యుత్ అలంకరణలతో సుందరీకరింప చేశారని, అలాగే ఈసారి బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించేందుకు పట్టణంలో పలు ఏర్పాట్లను చేస్తున్నారని బతుకమ్మ పండుగ ఆఖరి రోజు నల్లకుంట మినీ ట్యాంక్ బండ్ లో బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు తగిన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, మహిళలంతా ఆనందోత్సవాల మధ్య శ్రీదేవి శరన్నవరాత్రి, బతుకమ్మ పండుగను జరుపుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ప్రశాంత్ రెడ్డి, రమేష్, రాజు, నాయకులు మాలిక్ షాకీర్, నరసింహులు, రామ్మోహన్, ధ్రువ, కృష్ణారెడ్డి, సాయి, శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.



# టియుడబ్ల్యూజే యూనియన్‌లో చేరిక



**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 25(జనం సాక్షి)** మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన పలువురు జర్నలిస్టులు హైదరాబాదులోని టియుడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కార్యాలయంలో అధ్యక్షులు విరాహత్ అలీ, కార్యదర్శి మధు గౌడ్ సమక్షంలో టియుడబ్ల్యూజే యూనియన్‌లో చేరారు. ఈ సందర్భంగా విరహతి అలీ మాట్లాడుతూ గత 70 ఏళ్లుగా జర్నలిస్టుల ప్రయోజనాల కోసం తమ సంఘం రాజీలేని పోరాటం చేస్తు వదని తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలు కో ల్పోయిన ఎంతో మంది జర్నలిస్టుల కుటుంబాలకు తమ సంఘం అండగా నిలిచిందన్నారు. టీయూ డబ్ల్యు జే చేపట్టిన ప్రతి కార్యక్రమం అధికారికంగా రికా ర్డు చేయబడిందను 14,000 సభ్యత్వాలతో రాష్ట్రం లోని అతిపెద్ద సంఘంగా ఆవిర్భవించిందన్నారు.

**నెల రోజులలో కొత్త అక్రిడేషన్ కార్డులు**

గత ప్రభుత్వం ఇబ్బడి, ముబ్బడిగా అక్రిడేషన్ కార్డులు జారీ చేయడంతో అర్హులు కానీ వారు కూ డా జర్నలిస్టులుగా చలామణి అయ్యారని, అసలైన వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించి నూతన అక్రిడేషన్ లను జారీ చేయాలనే తలంపులో భాగంగానే ప్రక్రి య కొంత ఆలస్యమవుతుందని అన్నారు. రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పకడ్బందీగా విధివిధానాలను రూపొందిస్తున్నా రని, మరో నెల రోజుల్లో అక్రిడేషన్ కార్డుల జారీ ప్రక్రియ చేపట్టనున్నట్లు వెల్లడించారు.

**త్వరలోనే జర్నలిస్టులకు హెల్త్ స్కీమ్**

ప్రస్తుతం జర్నలిస్ట్ లకు ఉన్న హెల్త్ కార్డులు నామ్ కే వాస్తే గా ఉన్నాయని, అత్యవసర పరిస్థితిలో ఏ కార్పొరేట్ ఆసుపత్రి కూడా స్వీకరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి ప్రత్యమ్నాయంగా త్వరలోనే రాష్ట్రంలోనీ అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల లో జర్నలిస్టులకు వైద్యం అందించే విధంగా జర్నలిస్ట్ హెల్త్ స్కీమును తీసుకురానున్నట్లు విరాహత్ అలీ వివరించారు. యువ నాయకత్వం తో సంఘానికి నూతన జవసత్వాలు ఒకనాడు టీయూడబ్ల్యూజే (ఐజేయు)కు కంచుకోటగా ఉన్న పాలమూరు జిల్లా ప్రస్తుతం కొంత బలహీనపడిన ప్పటికీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు గౌడ్ కృషితో ఏ యూనియన్ లో సభ్యత్వం లేని 80 మంది జర్నలిస్టులు ఒకేరోజు చేరటం యూనియన్ బలోపేతానికి శుభసంకేతమన్నారు. గత ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో ఒక వర్గం జర్నలిస్టుల విలువలకే తిలోద కాలిచ్చేలా వ్యవహరించారని మండిపడ్డారు. సాధా రణ ఎన్నికల్లో రాజకీయ నాయకులు మనీ, మద్య ంతో మేనేజ్ చేసినట్లుగానే ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో కూడా జర్నలిస్టులను ప్రలోభాలకు గురిచేసి గెలిచా రన్నారు. అయినప్పటికీ ఏ ప్యానల్ కు సంబంధం లేని యువ జర్నలిస్టు నాగరాజు గౌడ్ కేవలం ఎనిమిది ఓట్ల తేడాతో ఓటమిపాలవటం జర్నలిస్టు లకు ఆయన పట్ల ఉన్న విశ్వాసానికి నిదర్శనం అన్నారు. సంఘానికి యువనాయకత్వం ఆవశ్యక తను గుర్తించి నాగరాజు లాంటి వారిని సంఘం లోకి స్వయంగా ఆహ్వానించామని.. సంఘం బలోపేతానికి కృషి చేయాలని ఆకాక్షించారు.

**టీయూడబ్లుజేను ప్రథమ స్థానంలో నిలుపుతాం**

**– సంఘం రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్**

ఒకప్పుడు రఘురామయ్య గౌడ్, హనుమంత్ రెడ్డి లాంటి ఉద్దండులు నాయకత్వం వహించిన సంఘానికి మహబూబ్ నగర్ జిల్లాలో పూర్వవైభవం తేనున్నామని రాష్ట్ర ప్రధాన కార్య దర్శి మధు గౌడ్ అన్నారు. ఇప్పటికే జిల్లాలో 135 2 సభ్యత్వాలు పూర్తి చేశామని, దీపావళి తరువాత మహాసభలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ నాయకులు, దిశ నర్సింలు, విద్యాసాగర్, విజయరాజు తదితరులు పాల్గొన్నారు.



## గృహప్రవేశంలో పశుసంవర్ధక శాఖ అధికారి, సిబ్బంది

**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 25(జనం సాక్షి)**

జిల్లా పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో పనిచేయుచున్న ఉమాదేవి నూతన గృహప్రవేశ శుభకార్యమునకు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ పి. వెంకటేశ్వర్లు,సిబ్బందితో కలిసి శుభకార్యమునకు విచ్చేసి నూతన గృహప్రవేశ లో ఉమాదేవి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సొంతం పనులు కూడా చేసుకోలేని స్థితికి తెచ్చిన మహేంద్ర వాహనం

**-12వ రోజుకు చేరిన మహేంద్ర షోరూం ముందు నిరసన**



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 25 (జనం సాక్షి)**

12 రోజులు నిరసన చేసిన బాధిత కుటుంబానని కి న్యాయం చేస్తాము అని చెప్పి నిరసన బంద్ చూపించిన మహేంద్ర యాజమాన్యం 3 రోజులు అవుతున్న నిర్లక్ష్యంగా వ్యవహరించి మాటా తప్పిన యాజమాన్యం పైన తిరిగి ప్రారంభమైన న్యాయం పోరాటం. గద్వాల మహేంద్ర షో రూమ్ దగ్గరికి వాహనం కొనడానికి వచ్చినప్పుడు నాకు కాళ్ళు చేతులు అన్ని బాగా ఉన్నాయి. కానీ మీ వాళ్ళు ప్రాబ్లం ఉన్న వాహనం నాకు ఇచ్చిన తర్వాత దాని వలన ఒక చెయ్యి కుడి చేయి నాలుగు వేళ్ళు, మణికట్టు కోల్పోవాల్సి వచ్చింది.ఇందువల్ల నేను ఏమి చేసుకోలేక పోతున్న,నా సొంత పనుల కూడా చేసుకోలేకపోతున్నా దీన్ని దృష్టిలో పెట్టుకొని నాకు న్యాయం చేయాలి అని మిమ్మలని కోరుతున్నానని నా భార్యపిల్లలను రోడ్డున పాడేయవద్దని మీకు కోటి నమస్కారాలతో చేస్తానని బాధితులు దాసరి బీచుపల్లి అన్నారు.

## నేటి నుంచి మద్యం షాపులకు టెండర్లు

**జిల్లాలో 49 మద్యం షాపులు**

**గౌడ సామాజిక వర్గానికి 9 మద్యం షాపులు**

**ఎస్సీలకు 9 మద్యం షాపుల కేటాయింపు**

**ఎస్టీలకు ఒక దుకాణం కేటాయింపు**



**మెదక్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 25 (జనం సాక్షి):** తెలంగాణ నూతన మద్యం పాలసీ (2025-27)లో భాగంగా జిల్లాలో 49 మద్యం షాపుల నిర్వహణకు ఎస్సీ, ఎస్టీ, బిసి గౌడ కులస్తుల రిజర్వేషన్ ఎంపిక కొరకు గురువారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆధ్వర్యంలో వీడియోగ్రఫీ మధ్య జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ, ఎస్టీ అభివృద్ధి శాఖ మరియు బీసీ అభివృద్ధి శాఖల అధికారుల సమక్షంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ వారు డ్రా నిర్వహించారు. జిల్లాలో మొత్తం 49 మద్యం దుకాణాలు ఉండగా వాటిలో బీసీ గౌడ సామాజిక వర్గానికి (09), ఎస్సీ సామాజిక వర్గానికి (06), ఎస్టీ సామాజిక వర్గానికి (01)లాటరీ ద్వారా మద్యం షాపులను ఎంపిక చేసి వాటి ఆమోదానికి రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కమిషనర్ కు పంపిస్తున్నట్లు పూర్తి గెజిట్ రేపు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మిగతా 33 షాపులు ఓపెన్ క్యాటగిరిలో ఉంచడం జరుగుతు ందని చెప్పారు. జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు జిల్లా ఎస్సీ అభివృద్ధిశాఖ అధికారి విజయలక్ష్మి, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జగదీష్ జిల్లా ఎస్టీ అభివృద్ధి అధికారి నీలిమ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి






**సదాశివపేట సెప్టెంబర్ 25(జనం సాక్షి) :** ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవా లని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం సీఎం సహాయ నిధి నుంచి 21 మందికి మంజూరైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతోమందికి ఆర్థికంగా చేదోడుగా నిలిచిందని అన్నారు. అర్హులైన వారందరికీ సీఎంఆర్ఎఫ్ తో పాటు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని అన్నారు. బిఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు చీల మల్లన్న, పెద్ద గొల్ల ఆంజనేయులు, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడిల సుమిత్ర సుధీర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతాగోపాల్, మాజీ ఎంపీపీ తొంట యాదమ్మ కృష్ణ, మాజీ ఎంపీటీసీలు అల్లం లలిత, శివ కుమార్, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు కలీం పటేల్, బిఆర్ఎస్ పట్టణ మైనార్టీ అధ్యక్షుడు ఖమీల్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**సీఎంఆర్ఎఫ్ పథకం నిరుపేదలకు వరం**

**- ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**



**మెదక్, సెప్టెంబర్ 25 (జనం సాక్షి):**

ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న నిరు పేదలకు సీఎంఆర్ఎఫ్ పథకం వరం లాం టిదని నర్సా పూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన 25 మంది లబ్దిదారులకు రూ .ఆరు లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజే శారు. మాజీ జెడ్పిటిసి సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, మేఘమాల సంతోష్, మాజీ ఎంపీపీ మంజుల కాశీనాథ్ మండల శాఖ అధ్యక్షులు గౌరీ శంకర్, పార్టీ జిల్లా నాయకు లు ముత్యం గారి సంతోష్, రవితేజ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, వేమారెడ్డి, మాజీ సర్పంచ్లు యాద గౌడ్, కరెంట్ రాజా గౌడ్, యాదయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు సిద్ధి రాములు తదితరులు పాల్గొన్నారు.

**సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం**

**- సీడీసీ చైర్మన్ గడిల రామ్ రెడ్డి**

**సదాశివపేట సెప్టెంబర్ 25(జనం సాక్షి)**

ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం లాంటిదని సిడిసి చైర్మన్ గడీల రామ్ రెడ్డి అన్నారు. మండల పరిధి వెంకటాపూర్ గ్రామానికి చెందిన గొంటెల సువర్ణ అనారోగ్యంతో బాధపడు తూ ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన 60 వేల రూపా యల చెక్కును స్థానిక నాయకులతో కలిసి అందజేసిన సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి. గ్రామ మాజీ ఎంపీటీసీ ఒగ్గు శ్రీనివాస్ మాట్లాడుతూ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి సహకారంతో లబ్దిదారులకు చెక్కులను అందించడం అన్నారు. బీసీ సెల్ మండల అధ్యక్షుడు దుర్గం బోయి కృష్ణ, ఆత్మకూరు తాజా మాజీ సర్పంచ్ గంగన్న, ఏటిగడ్డ సంఘం తాజా మాజీ సర్పంచ్ నర్సింలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్, నాయకులు మోహన్,అజీమ్,వెంకట్ రెడ్డి,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అక్రమ నిర్మాణం చేపట్టిన కేసులో నిందితులకు ఐదు రోజుల శిక్ష

**మల్దకల్ సెప్టెంబర్ 25 (జనంసాక్షి)**

అనుమతి లేకుండా ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాన్ని చేపట్టిన వారికి 500 రూపాయల జరిమానా లేదా ఐదు రోజుల జైలు శిక్ష విదిస్తూ ఫస్ట్ అడిషనల్ సెషన్స్ కోర్ట్ మహబూబ్ నగర్ జడ్జి కళ్యాణ్ చక్రవర్తి తీర్పును వెల్లడించారు. జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం కుర్తిరావులచెరువు గ్రామానికి చెందిన హరిజన తిములమ్మ,పెద్ద బుచ్చన్న దంపతులు,సర్వే నెం.46 లో ఉన్న ప్రభుత్వ భూమిలో అనధికారంగా బాత్రూములు నిర్మిస్తున్నట్లు మల్దకల్ తహసిల్దార్ మీర్ అజీమ్ అలీ 2020న మల్దకల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అప్పటి మల్దకల్ ఎస్ఐ ఎస్.కృష్ణ ఓబులారెడ్డి విచారణ చేపట్టి కేసు నమోదు చేసి,కోర్టులో ఛార్జ్ షీట్ నమోదు చేశారు. జిల్లా ఎస్పీ టి .శ్రీనివాసరావు, ఆదేశానుసారం జిల్లా అదనపు ఎస్పీ కె.శంకర్ సూచనలతో డిఎస్పి వై మొగులయ్య పర్యవేక్షణలో మహబూబ్నగర్ కోర్టులో కేసు ట్రైల్ సమయంలో గద్వాల్ సిఐ టి శ్రీను, మల్దకల్ ఎస్సై నందికర్ లు సాక్షులను మోటివేట్ చేశారు. గురువారం కేసు విచారణ జరుగగాజడ్జి కళ్యాణ్ చక్రవర్తి ఇరువురి వాదనలు విన్న తర్వాత నేరస్థులపై నేరం రుజువైనందున నిందితులు హరిజన తిమ్ములమ్మ, పెద్ద బుచ్చన్న 500 జరిమా నా, 5 రోజులనెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారు.నేరస్థులకు జైలు శిక్ష పడడానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ కిరణ్ కుమార్ రెడ్డి,కోర్టు లైజనింగ్ ఏ ఎస్సై నర్సింహులుసహకరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కేసు ఇన్వెస్టిగేషన్ అధికారి అప్పటి మల్దకల్ ఎస్సై కృష్ణ ఓబుల్ రెడ్డి, ప్రస్తుత ఎస్సై నందికర్‌లను పబ్లిక్ ప్రాసిక్యూటర్ కిరణ్ కుమార్ రెడ్డి,కోర్టు లైజనింగ్ ఏ.ఎస్సై కె .నర్సింహులులను జిల్లా ఎస్పీ అభినందించారు.



## పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియచేసిన మాజీ ఎమ్మెల్యే

**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 25(జనం సాక్షి) :** కర్నూలులోని అలంపూర్ మాజీ ఎమ్మెల్యే అబ్రహం స్వగృహంలో నరేష్ రాయల్ పుట్టిన రోజు సందర్భంగా అబ్రహం ఆశీర్వాదం తీసుకున్న నరేష్ కేకు కట్ చేపించి అలంపూర్ మాజీ శాసన సభ్యులు అబ్రహం పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజి జడ్పిటిసి కాశపోగు రాజు,మహేంద్ర, వీరేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కాత్యాయని అమ్మవారుగా దుర్గామాత

**వీపనగండ్ల, సెప్టెంబర్ 26 (జనం సాక్షి)**



వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో దేవి శరన్న నవరాత్రి ఉత్సవంలో భాగంగా కాత్యాయని అమ్మవారుగా దర్శనమిచ్చారు. అంగరంగ వైభవంతో పూలమాలలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## శుభ కార్యానికి హాజరైన సుహాసిని రెడ్డి



**శివ్వంపేట సెప్టెంబర్ 25 జనంసాక్షి :** మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన కుమ్మరి నాగరాజు కూతురు ప్రత్యూష పుట్టు పంచల శుభ కార్యం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, ప్రముఖ సంఘ సేవకులు బీసీ నాయకులు బండారి సంతోష గంగాధర్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె ఈ శుభకార్యానికి హాజరై చిన్నారి ఆశీర్వాధించారు. ఈ సమయంలో ఆమె వెంట నాయిని బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు స్వామి కాంగ్రెస్ నాయకులు బండారి ముత్యాలు, బండారి యాదగిరి బండారి శ్రీను, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి నాగేష్, పిల్లి నరేష్, పిల్లి అంజయ్య, గొల్లపల్లి పెద్ద నరసన్న, మంగలి శ్రీను,బండారి సాయి కిరణ్, బండారి శ్రీకాంత్, గాండ్ల దాసు లతో పాటు కుటుంబ సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : సీఐ

**చేర్యాల (జనంసాక్షి) సెప్టెంబర్ 25 :**



గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో పాటు రాబోయే మూడు రోజులు భారీ వర్ష సూచనలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చేర్యాల సీఐ శ్రీను కోరారు. భారీ వర్షాలతో వాగులు, చెరువులు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నా సమయంలో ప్రయాణికులు ఎవరు వెళ్లే ప్రయత్నం చేయవద్దని తెలిపారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే స్థానిక పోలీస్ స్టేషన్ సంప్రదించాలని, లేదా 100కు డయల్ చేసి సహాయం పొందాలని సీఐ సూచించారు.

## భద్రత, పోషణలపై అవగాహన : జిల్లా కలెక్టర్

**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 25 (జనం సాక్షి)**



స్నేహ కార్యక్రమం ద్వారా 18సం లోపు బాలికలను సంఘాల్లో చేర్చి వారికి భద్రత, పోషణ,ఆరోగ్యం, విద్య తదితర విషయాలపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. గురువారం ఐడీఓసీ సమావేశం హాల్ నందు భద్రత, పోషణ సాధికారత, ఆరోగ్య శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మహిళల అక్షరాస్యత తక్కువగా ఉండటం, బాల్యవివాహాలు అధికంగా జరగడం, పోషకాహార లోపం, అనీమియా వంటి సమస్యలు అరికట్టడానికి "స్నేహ సంఘాలు" ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సంఘాల ద్వారా బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలను గ్రూప్ డిస్కషన్ ద్వారా పంచుకునే వేదికగా ఉపయోగపడతాయని, వాటి పరిష్కారానికి మార్గాలు చూపుతాయని ఆయన పేర్కొన్నారు. గత సంవత్సరం నుండి ఇప్పటి వరకు జరిగిన స్నేహ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాలను ప్రతి ఒక్కరు ఆచరణలో పెట్టాలన్నారు. మరింత మంది బాలికలను సంఘాలలో చేర్చి వారికి అవగాహన కల్పించడం అత్యవసరం అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాలికలలతో నేరుగా మాట్లాడి వారి అనుభవాలు తెలుసుకున్నారు. బాలికలు స్నేహ కార్యక్రమం ద్వారా పొందిన అవగాహనను పంచుకున్నారు, వారు ఎదుర్కొంటున్న సమస్యల విషయం కూడా తెలిపారు. కలెక్టర్ సమస్యలను విని వాటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,యునిసెఫ్ ప్రతినిధి జోన్స్,లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస రావు,అడిషన్ డి.ఆర్.డి.ఓ శ్రీనివాస రావు,ఏపీఎంలు, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై సుదీర్ఘ సమీక్ష



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 25(జనం సాక్షి)**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి కనిపించేలా క్షేత్ర స్థాయిలో చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత అధికారులతో కేంద్రంలో నిర్మాణపు పనులు పురోగతిపై మండల వారీగా సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులలో లక్ష్య సాధనకు చిత్తశుద్ధితో కృషి చేయాలి అన్నారు.ఈ సందర్భంగా మండలాల వారిగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు ఎన్ని, వాటిలో ఎన్ని గ్రౌండింగ్ అయ్యాయి, ఎన్ని ఇండ్లు ఏ దశలో నిర్మాణంలో ఉన్నాయి తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఇళ్ల నిర్మాణాలలో వెనుకంజలో ఉన్న మండలాలు పనులను వేగవంతం చేసి స్పష్టమైన పురోగతి సాధించాల్సిందేనని స్పష్టం చేశారు. మంజూరీలు పొందిన వారందరూ తక్షణమే ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా లబ్ధిదారులను ప్రోత్సహిస్తూ, క్షేత్రస్థాయిలో పక్కాగా పర్యవేక్షణ చేయాలని సూచించారు.ఉచిత ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆయా నిర్మాణ దశలను బట్టి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నేరుగా వారి ఖాతాలలో బిల్లులు జమ అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ లో లబ్ధిదారుల వివరాలను ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ పోర్టల్‌లో ఆన్లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాలకు అందించిన రుణాలను వెంటనే మహిళా సంఘాల ఖాతాల్లో జమ చేయాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,గృహ నిర్మాణ శాఖ డి.ఈ.కాశీనాథ్,డిపిఓ నాగేంద్రం, ఎల్డియం శ్రీనివాస రావు, పంచాయత్ రాజ్ ఈ.ఈ. ప్రభాకర్,మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి సంస్థాన వారసుడిని కలిసిన జిల్లా ఎస్పీ



**వనపర్తి బ్యూరో సెప్టెంబర్-25 (జనంసాక్షి)**

వనపర్తి సంస్థాన వారసుడైన రాజా కృష్ణదేవరావు ని,జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, నాగవరం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా పూల మొక్కను అందజేశారు. 450సంవత్సరాలకు పైగా సాగిన వనపర్తి సంస్థాన విశేషాలను గూర్చి వారు మాట్లాడుకున్నారు. సంస్థానాధీశులు తమ పాలనా కాలంలో ప్రజలకు అవసరమైన వ్యవసాయ వాణిజ్య తాగు సాగునీటి సౌకర్యాలు కల్పించడమే గాక సాహిత్య సాంస్కృతిక సాంకేతిక పరిజ్ఞానానికి పెద్దపీట వేసిన వివరాలను గుర్తుకు చేసుకున్నారు. "సూగూరు సిక్క"పేరున వనపర్తి సంస్థానానికి ప్రత్యేక కరెన్సీని ఏర్పాటు చేసుకొని అది నిజాం రాష్ట్రంలో చెల్లుబాటు అయ్యేలా అనుమతులు ఉండేవని తెలిపారు. వనపర్తి పట్టణ, జిల్లాలోని శాంతి భద్రతల గురించి రాజా కృష్ణదేవరావు ఎస్పీని అడిగి తెలుసుకున్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్, కిరణ్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్, అప్పలనాయుడు, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్ ఉన్నారు.

## న్యాల్‌కల్‌లో..స్వచ్ఛతా హీ సేవా

**న్యాల్ కల్, సెప్టెంబర్ 25, (జనం సాక్షి) :** మండల కేంద్రమైన న్యాల్ కల్ లో గురువారం.. స్వచ్ఛతా హీ సేవా 2025 కార్యక్రమాన్ని చేపట్టారు. జహీరాబాద్ నియోజకవర్గం ప్రత్యేక అధికారి జానకి రెడ్డి ఆదేశం మేరకు మండల ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి, ఎంపీడీఓ గూడెం శ్రీనివాస్ పర్యవేక్షణలో కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీ, అంబేద్కర్ విగ్రహం ఆవరణ, తదితర ప్రదేశాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో స్థానిక సహకార సంఘం చైర్మన్ సిద్ధి లింగయ్య స్వామి, ఎంపీఓ సౌజన్య, మా పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, వివిధ శాఖలకు చెందిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి



**మక్తల్, సెప్టెంబర్ 25 (జనంసాక్షి)**
భారతీయ జనతా పార్టీ అర్బన్ శాఖ ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మక్తల్ పట్టణంలోని ఆజాద్ నగర్ చౌరస్తాలో పండిత్ దీన్ దయాల్ చిత్రపటానికి బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం సేవాపక్ష కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ ఆవరణలో కంకర డస్ట్ వేసి శ్రమదదానం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కల్లూరు నాగప్ప, కుర్వ హనుమంతు, బిజెపి అర్బన్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, సుకన్య శేఖర్, మాజీ అధ్యక్షులు లక్ష్మణ్, ప్రతాప్ రెడ్డి, నారాయణ, మాజీ కౌన్సిలర్ బుగ్గన, కొండయ్య, రేణుక నరసింహ, సూర్య ఆంజనేయులు, కృష్ణమూర్తి, భీమేష్ పట్టణ ప్రధాన కార్యదర్శులు నరేందర్, లింగం, బిజెవైఎం జిల్లా నాయకులు మహేష్ నగర్, బిజెవైఎం అధ్యక్షులు నరసింహ, బ్యాటరీ రాజు తదితరులు పాల్గొన్నారు.

**దీన దయాళ్‌కు ఘన సన్మానం**



**మాగనూర్ సెప్టెంబర్ 25(జనం సాక్షి):**
బిజెపి వ్యవస్థాపకులు పండిత్ దీన దయాళ్ జయంతిని గురువారం మండల కేంద్రంలో బీజేపీ ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లె నర్సప్ప ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దీన దయాళ్ ను స్ఫూర్తిగా తీసుకొని ఆత్మ నిర్భర్ భారత్ కోసం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీలో జిల్లా కార్యదర్శిగా నియామకం అయిన ఉజ్జెల్లి కనకరాజ్‌ను సన్మానించారు. కార్యక్ర మంలో మాజీ అధ్యక్షులు జయానంద్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు డి రాఘవేంద్ర, కరిమని తిమ్మప్ప, నాయకులు ప్రతాప్ రెడ్డి, దండు భీంరాజ్, మండల కార్యవర్గ సభ్యులు మల్లేష్, ఆంజప్ప గౌడ,కిష్టయ్య గౌడ, శ్రీపాద, పెద్దతిమ్మప్పోళ్ల వెంకటప్ప, ఉషానోళ్ల వెంకటప్ప, అలిగేరి శివాజీ బూత్ అధ్యక్షులు వీరేష్, కేశవరెడ్డి, బుర్ర రమేష్, గుండెల మహేష్ పర్సురం, నర్సింహా, వర్కుర్ శీను, బంగి అశోక్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

**ఖిల్లాలో పండిట్ దీన్ దయాళ్ జయంతి వేడుకలు**



**ఖిల్లా ఘనపురం, సెప్టెంబర్ 25 (జనం సాక్షి):**
ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని బిజెపి మండల నాయకుల ఆధ్వర్యంలో ప్రవాస్ యోజన కార్యక్రమం లో భాగంగా భారతీయ జన సంఘ్ సహ వ్యవస్థాపక నేత ఏకాత్మతా మానవతా వాద సిద్ధాంతాన్ని ప్రవచించిన మహనీయులు దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా మండల ఇంచార్జ్ ఎ. సీతా రాములు, మండల అధ్యక్షులు బుచ్చిబాబు, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి బి. అశన్న, జిల్లా పంచాయతీ సెల్ కన్వీనర్ జి. విక్రమ్, మండల ప్రధాన కార్య దర్శి సి. గోపాల్ రెడ్డి, వి.హెచ్. పి. నాయకులు సత్యనారాయణ, శేఖర్, రాం చంద్రయ్య, చిలుక పెద్ద చెన్నయ్య, రమేష్ మన్నెం, రఘురాములు, మహిళలు పాల్గొన్నారు.



**దీన దయాళ్ జీవితం అందరికీ ఆదర్శం : ఎంపి.డికె.అరుణ**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25(జనం సాక్షి):**
బిజెపి వ్యవస్థాపకులు పండిట్ దీన దయాళ్ జీవితం అందరికీ ఆదర్శం అని ఆయన స్ఫూర్తితో ముందుకు సాగుదాం అని పాలమూరు ఎంపి డి కే అరుణ,బిజెపి రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామా జీ అన్నారు. సేవా పక్షం లో భాగంగా దిన దయాళ్ జయంతినీ ఘనంగా నిర్వహించారు. నారాయణపేట లో సేవా పక్షంలో భాగంగా పట్టణం లోని సరస్వతి శిశు మందిరం పాఠశాల ఆవరణ లో ఎంపి.డికె.అరుణ మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ప్రకృతి సమతౌల్యం కోసం చెట్లు పెంచడం అవసరమని వాటి ప్రాధాన్యత ఎంతో ఉం దని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరున ఒక మొక్క నాటి పరిరక్షిం చాలని కోరారు. బిజెపి రాష్ట్ర నాయకులు కే. రతంగ్ పాండురెడ్డి, బి.కొండయ్య,జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాసులు, జిల్లా బిజెపి అద్యక్షుడు సత్య యాదవ్, ఉపాధ్యక్షుడు కే.శ్రీని వాసులు, ప్రధాన కార్యదర్శులు లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్,తిరుపతి రెడ్డి,బలరాం రెడ్డి,కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

**ఘనంగా ఉపాధ్యాయ జయంతి**



**పాపన్నపేట, సెప్టెంబర్ 25 (జనంసాక్షి) :**
పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని గురువారం కొత్తపల్లి గ్రామంలో పాపన్నపేట భాజపా శ్రేణులు ఘనంగా నిర్వహించారు. అమ్మ పేరుతో మొక్కలు నాటారు. పార్టీ మండల అధ్యక్షుడు వడ్ల సంతోష్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు బైండ్ల సత్యనారాయణ,జిల్లా సీనియర్ నాయకులు బికొండ రాములు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ గౌరీ దేవిగా బంగారు మైసమ్మ తల్లి దర్శనం

**జడ్చర్ల, సెప్టెంబర్ 25 (జనంసాక్షి):** మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేటలో ఐబి బంగ్లా సమీపంలో 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవత శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 4వ రోజు గురువారం శ్రీ గౌరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కావేరమ్మపేట గ్రామచావిడి దగ్గర ఏర్పాటు చేసిన దుర్గామాత మంటపం దగ్గర నేడు శ్రీ మల్లికార్జున భజన బృందం చే భజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, భజన అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని విజయవంతం చేయాలని దుర్గామాత కమిటీ సభ్యులు తెలిపారు.


## ఘనంగా దేవి నవరాత్రోత్సవాలు



**శివ్వంపేట సెప్టెంబర్ 25 జనంసాక్షి :** దేవి శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా మండల పరిధిలోని దొంతి గ్రామంలో నెలకొల్పిన దుర్గామాత మండపంలో గురువారం అమ్మవారికి మాలధారణ మాత స్వాములు మండపంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు భక్తులతో కలిసి మండపంలో కొలువైన అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత భక్తులకు అమావారి తీర్ధ ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పాలవజ్జల ఫణిశశాక్ శర్మ, నాయకులు వంజరి రాహుల్, పూజారులు, భక్తులు మాత స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా సుదర్శన హెూమం

**శివ్వంపేట సెప్టెంబర్ 25 జనంసాక్షి :** శివ్వంపేట మండలం సికింద్లాపూర్ గ్రామ శివారులోని దాట్టమైన అటవీ ప్రాంతంలో స్వయంభూ శ్రీ లక్ష్మి నర్సింహ స్వామి వెలిశారు. ఈ దేవాలయంలో స్వామివారి జన్మనక్షత్రం స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని, ప్రతి మాసం జరిపే శ్రీ సుదర్శన లక్ష్మీ నారసింహ స్వామి హెూమం గురువారం భక్తుల సమక్షంలో వైభవంగా నిర్వహించారు. ఈ సుదర్శన హెూమ పూజాది కతృవులకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై దేవాలయం లో స్వామివారిని దర్శించుకొని ఆలయం లో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయ కార్యనిర్వహణాధికారి శశిధర్, ఆలయ ప్రధాన అర్చకులు ధనుంజయ శర్మ, పూజారి విద్యాకర్ చారి, జూనియర్ సహాయకులు నరసింహ రెడ్డి లతో పాటు యాగ్నికులు సముద్రాల నరసింహ చార్యులు, వేద పండితులు సాత్విక్ ఆచార్య ఆధ్వర్యంలో ఈ సుదర్శన హెూమం నియమ నిష్ఠలతో అత్యంత వైభవం గా జరిపారు. జంట నాగరాలతో పాటు ఉమ్మడీ జిల్లా లోని వివిధ ప్రాంతాలకు చెందిన స్వామివారి భక్తులు పాల్గొన్నారు.



# కాత్యాయని దేవి అలంకరణలో అమ్మవారు



**వెల్దండ సెప్టెంబర్ 25 (జనంసాక్షి) :** దేవీ నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని ఈరోజు వెల్దండ మండల కేంద్రంలోని బుధార్ పేట ఆంజనేయ స్వామి ఆలయం వద్ద వెల్దండ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత ఉత్సవాల్లో భాగంగా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, ప్రజా దర్బార్ విలేకరి శ్రీనివాస్ ఏర్పాటుచేసిన పూజా అన్నదాన కార్యక్రమం పాల్గొన వెల్దండ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, ఎన్ హెచ్ పిఎస్ రాష్ట్ర కార్యనిర్కా అధ్యక్షుడు శంకర్ నాయక్, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు పుల్లయ్య, లాల్ నాయక్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

**శ్రీ కాత్యాయని దేవి అలంకారంలో వాసవి మాత**

**మల్దకల్ సెప్టెంబర్ 25(జనంసాక్షి)**
మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో గురువారం శ్రీ కాత్యాయనిదేవిగా అమ్మ వారిని భక్తులకు దర్శనం దర్శనం ఇచ్చారు. ఆలయ అర్చకులు రమేష్ ఆచారి, రవి, చైతన్య, ప్రద్యుమ్నులు విశేష పూజలు,లక్ష్మీ, సరస్వతి, కాత్యాయని హెూమాలు నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. పూజా దాతలు ఇల్లూరి అశోక్ అండ్ సన్స్,ఆళ్లగడ్డ వెంకటేష్, కొల్లూరు సత్యనారాయణ అండ్ సన్స్,మనసాని వెంకటేష్ అండ్ సన్స్ దంపతులు పూజలు నిర్వహించారు. సాయంత్రం దేవాలయంలో కుంకుమార్చన భక్తిశ్రద్ధలతో మహిళలు పాల్గొని నిర్వహించారు. ఆర్యవైశ్య మండల అధ్యక్షులు నాగరాజు, పట్టణ అధ్యక్షులు బాదామి శ్రీనివాసులు, వ్యవస్థాపకులు మనసాని నాగరాజు పాల్గొన్నారు.

**కవాతు మైదానంలో బతుకమ్మ సంబరాలు**

**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 25(జనం సాక్షి):**
మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ ఆధ్వర్యంలో పోలీసు ప్రధాన కార్యాలయం కవాతు మైదానంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయ బతుకమ్మ పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ఎస్పీ మాట్లాడుతూ “బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అన్నారు. కార్యక్రమంలో మహిళా పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.





**అమ్మవారిని దర్శించుకున్న చైర్మన్**

**పాపన్నపేట,సెప్టెంబర్ 25 (జనంసాక్షి):** మెదక్ జిల్లా ఏడుపాయల రాజగోపురంలో ప్రతిష్టించిన ఉత్సవ మూర్తి దుర్గమ్మను గురువారం మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి దర్శించు కున్నారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి వారికీ తీర్థప్రసాదాలు అందజేశారు. కూష్మాండ దేవిగా వనదుర్గమ్మ భక్తులకు దర్శనమిచ్చింది.





# అమ్మవారి చల్లని ఆశీస్సులు మండలంలోని ప్రజలపై ఉండాలి

### - వంగ రాజేశ్వర్ రెడ్డి

**నంగునూరు,సెప్టెంబర్ 25 (జనం సాక్షి) :** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని శ్రీ దేవీ శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా వంగ రాజేశ్వర్ రెడ్డి గట్లమల్యాల, సంతోష్ నగర్, కొండంరాజుపల్లి,ఖాతా నాగరాజుపల్లి,మగ్దూంపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన శ్రీదుర్గ దేవి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలోని యువత సాదరంగాఆహ్వానించగా మాణిక్యాలతో మహిళలు హారతి ఇవ్వగా గ్రామ ప్రజలు డబ్బు చప్పులతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాలల్లో భాగంగా నన్ను మీ గ్రామానికి ఆహ్వానించడం చాలా సంతోషంగా ఉంది.దుర్గ దేవి ఆశీస్సులతో మీరు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అందరూ ఉండాలని మనసారా కోరుకుంటున్నాను,అలాగే ఇంత ఆత్మీయంగా నన్ను మీరందరూ ఆహ్వానిచినందుకు పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసినారు. ఈ కార్యక్రమం లో పలు గ్రామాల నాయకులు, యూవత పాల్గొన్నారు.

## మృతికి కారణమైన డ్రైవర్‌పై చర్యలు తీసుకోండి

**ఉర్కొండ సెప్టెంబర్ 25, (జనం సాక్షి**
నిర్లక్ష్యంగా వాహనం నడిపి నా భర్త మృతికి కారణమైన డీసీఎం డ్రైవర్ పై చట్టరిత్య చర్యలు తీసుకోవాలని మృతుడి భార్య సునీత స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు పెట్టడం జరిగింది. ఎస్సై కృష్ణదేవ తెలిపిన ప్రకారం బుధవారం రాత్రి మండల కేంద్రంలోని జాతీయ రహదారి పై ఊరుకొండ -ముచ్చర్లపల్లి గ్రామాల మధ్యలో దాబా హెూటల్ సమీపంలో డీసీఎం డ్రైవర్ అజాగ్రత్తగా వాహనం నడిపి నాగర్ కర్నూల్ జిల్లా ఉర్కొండ మండలం రాచాల పల్లి గ్రామ పంచాయతీలోని కాల్య తండకు చెందిన పాత్ల వత్ శ్రీనివాస్ గాయాలపాలై అక్కడికక్కడే మరణించాడని మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ కృష్ణదేవ తెలియజేశారు.

# తెలంగాణ సాంస్కృతికి నిదర్శనం బతుకమ్మ

### - టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

**సంగారెడ్డి, సెప్టెంబర్ 25 ( జనం సాక్షి) :** తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు నిదర్శనంగా బతకమ్మ సంబరాలు జరుపుకుంటారని టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి పేర్కొన్నారు. వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిర్మల జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు... కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ సంబరాలను మునుపెన్నడూ లేని విధంగా నిర్వహించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుందన్నారు. తెలంగాణ సాంస్కృతి ఉట్టిపడేలా సంబరాలు జరుపుకుంటున్నారని ఆమె అన్నారు. కందిలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలలో వీరశైవ లింగాయత్ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆటపాటలతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో. వీరశైవ లింగాయత్ సమాజం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు, ప్రధాన కార్యదర్శి కొంక రాజేశ్వర్, కోశాధికారి సంతోష్ పాటిల్, యువజన అధ్యక్షులు బుగ్గన గారి మల్లికార్జున్, సదాశివపేట తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ పాటిల్ , కంది మాజీ సర్పంచ్ విమల వీరేశం, వీరశైవ లింగాయత్ సమాజం మహిళా అధ్యక్షురాలు పట్లోళ్ల అరుణ, కార్యదర్శి శారద , మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నపూర్ణ, నాయకులు గందిగ రాజు, అశోక్ ,శివ కుమార్ పాల్గొన్నారు.



# టీబీ పేషెంట్స్‌కు ఎస్బిఐ ఫౌండేషన్ ద్వారా న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ

**వెల్దండ సెప్టెంబర్ 25 (జనంసాక్షి) :**
వెల్దండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 27 టీబీ పేషెంట్స్‌కు ఎస్‌బిఐ ఫౌండేషన్ ద్వారా న్యూట్రిషన్ కిట్స్ డిస్ట్రిబ్యూషన్ చేశారు. ఇందులో సింధు మెడికల్ ఆఫీసర్, క్లస్టర్ సిహెచ్ఓ శ్రీనివాస్, స్టేట్ కోఆర్డినేటర్ హనుమంతు, సజీద్ అలీ, గౌరీ కుమార్ పర్యవేక్షకులు మురళి కృష్ణ, ప్రమోద్ కుమార్, కవిత, సుమిత, ఆరోగ్య కార్యకర్తలు మధుసూదన్ రెడ్డి, లక్ష్మణ్,జహంగీర్ బీ, మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింధు మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ టీబీ పేషెంట్స్‌కు ఈ కిట్ ఉపయోగం కరంగా ఉంటుందని పేర్కొంటూ ఫౌండేషన్ వారికి ధన్యవాదములు తెలిపినారు.



# శిరసనగండ్లలో మినీ గ్రంథాలయానికి భూమి పూజ



**చారకొండ, సెప్టెంబర్ 25 (జనంసాక్షి)**
చారకొండ మండల పరిధిలోని శిరసనగండ్ల గ్రామంలో గ్రంథాలయ భవన నిర్మాణానికి అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లురవి గురువారం శంకుస్థాపన చేశారు. అంతకుముందు అపర భద్రాద్రిగా ప్రసిద్ధి చెందిన శిరసనగండ్ల సీతారామచంద్రస్వామి దేవస్థానమును దర్శించుకొని ,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఇండ్లను కోల్పోయిన బాధితులకు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజా కార్యక్రమాన్ని ప్రారంభించారు. శిరసనగండ్ల గ్రామంలో పాఠకుల సౌకర్యం కోసం శాశ్వత గ్రంథాలయ కోసం రెండు లక్షల నిధులతో భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ..ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు.
ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రంథాలయ భవనం పూర్తి అయ్యాక విద్యార్థులు చదవడానికి, అధ్యయనం చేయడానికి, పరిశోధన లు చేయడానికి గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. గ్రంథాలయం మంచి పఠన అలవాట్లను పెంపొందించడానికి సహాయపడతాయి. జ్ఞానాన్ని నేర్చుకోవడానికి ప్రశాంతమైన వాతావరణాన్ని అందిస్తుందన్నారు. విమర్శనాత్మక ఆలోచనను పెంపొందించి, సమాచారాన్ని విశ్లేషించగల సామర్థ్యాన్ని పెంచుతాయనీ అన్నారు.
ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండా వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బలరాం గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గణేష్ గౌడ్, నాయకులు గోరేటి శివ, కేశమోని శంకరయ్య, గుండె శివ, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూపు -1లో మెరిసిన ముచ్చర్లపల్లి ఆణిముత్యం

### అభినందించిన బిజెపి రాష్ట్ర నేత జనార్ధన్ రెడ్డి

**ఉర్కొండ సెప్టెంబర్ 25, (జనం సాక్షి)**
ఊరుకొండ మండలంలోని ముచ్చర్లపల్లి గ్రామానికి చెందిన మారుపాకుల సత్య లింగం గౌడ్ కుమా రుడు మారుపాకుల రోహిత్ గౌడ్ ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్ 1 తన ప్రతిభ కనబరిచి 128 ర్యాంకును సాధించడం జరిగింది. గ్రామానికి చెందిన యువకుడు గ్రూపులో ర్యాంకు సాధించి ఉద్యోగం సంపాదించడంతో జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి రోహిత్ గౌడును అభినం దించారు. రోహిత్ గౌడ్ ప్రాథమిక విద్య సెయింట్ పీటర్ పబ్లిక్ స్కూల్, నారాయణ



కాలేజీలో ఇంటర్మీడియట్, కాకతీయ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కాలేజీలో బిటెక్ ఇంజనీరింగ్ పూర్తి చేశారు. గ్రూప్స్ కు ప్రిపేర్ కావడంతో 128 ర్యాంకు రావడంతో డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ పోస్ట్ ను ప్రభుత్వం కేటాయించడం జరిగింది. మారుమూల పల్లె నుండి గ్రూప్స్ లో ర్యాంక్ సాధించి ఉన్నత స్థాయి ఉద్యోగం సంపాదిం చినందుకు గ్రామస్తులు పలువురు ప్రశంసించారు.

# 27న సంగారెడ్డి కలెక్టరేట్ వద్దా ధర్నా

### - జయప్రదం చేయండి

### సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు



**కొండాపూర్ సెప్టెంబర్ 25 (జనం సాక్షి)**
త్రిబుల్ఆర్ అలైన్మెంట్ వెంటనే మార్చి రైతులకు న్యాయం చేయాలనీ సిపిఎం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వంను డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం ఆధ్వర్యంలో కొండాపూర్ మండలంలోని మారేపల్లి, రాంపూర్ తండా, శివ్వన్న గూడెం గ్రామాలలో ట్రిపుల్ ఆర్ లో భూములు కోల్పోతున్న రైతులతో సమావేశం అయ్యారు. పచ్చని పంటలు పండే భూములను వదిలి మేము ఎలా బ్రతకాలని సిపిఎం నాయకులతో భూ బాధిత రైతులు సిపిఎం నాయకులతో తమ ఆవేదనను వ్యక్తం చేశారు. మా జీవనదారం అయినా పొలాలు విడిచిమేముఉండలేమాన్నరు. మా ప్రాణాలు వదులుతాము కానీ భూములు వదులుకోమాన్ని రైతులు అన్నారు. ఈ సందర్బంగా జయరాజు మాట్లాడుతూ ట్రిపుల్ ఆర్‌లో పెద్దల భూముల కోసం పేద రైతులను బలి చేయొద్దనీ ప్రభుత్వంను హెచ్చరించారు. ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్ వెంటనే మార్చాలనీ ప్రభుత్వంను డిమాండ్ చేశారు. రైతులు దైర్యం గా ఉండాలని, మీకు అండగా సిపిఎం ఉంటుందన్నారు. ప్రభుత్వ అధికారులు వెంచర్లను కాపాడుటకు తీవ్రమైన ప్రయత్నం చేస్తున్నదన్నారు. అలైన్ మెంట్ మార్చకుంటే అడ్డుకుందామని చెప్పారు. త్రిబుల్ ఆర్ అలైన్ మెంట్ మార్చాలని, తప్పనిసరి పరిస్థితుల్లో భూములు తీసుకోవాల్సి వస్తే భూమికి బదులు భూమి కొనివ్వాలని, బహిరంగ మార్కెట్ ప్రకారం ధర చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 27న సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద త్రిబుల్ ఆర్ బాధితుల పక్షాన సీపీఐ (ఎం) చేపట్టనున్న ధర్నా లో రైతులు స్వచ్ఛందంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్, జిల్లా కమిటి సభ్యులు కృష్ణ మండలం కార్యదర్శి రాజయ్య, రైతులు, పరమేష్, విట్టల్ వినోద్, ముకుంద రెడ్డి, భీమ్ సింగ్,లాలు నాయక్, శివ రాములు,తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల సేవలు అభినందనీయం

## సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**మెదక్, సెప్టెంబర్ 25 (జనం సాక్షి):** గ్రామ పంచాయతీ కార్యదర్శులు సేవలు అభినందనీయమని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. జిల్లాలోని కొల్చారం మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం మండల ప్రత్యేక అధికారి, జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ రాధా కిషన్ అధ్యక్షతన మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులతో మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, సమస్యలు, మిషన్ భగీరథ తాగునీటి సరఫరా తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ ఏడాదికాలంగా పంచాయతీ కార్యదర్శులకు నిధులు రాకున్నా అప్పులు చేసి ఇంట్లో బంగారాన్ని కుదువ పెట్టి గ్రామపంచాయతీలలో అభివృద్ధి పనులు పంచాయతీ కార్యదర్శులు చేస్తున్నారని ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు సేవలను ఎమ్మెల్యే కొనియాడారు. మండలంలో ఒక గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామ జనాభాకు అనుగుణంగా రూ. రెండు నుండి రూ.ఐదు లక్షల వరకు అప్పులు చేశారన్నారు. రెండు సంవత్సరాలుగా పంచాయతీ పాలకవర్గాలు లేకపోవడం ఏడాది కాలంగా ప్రభుత్వం నిధులు రాకుండా గ్రామ పంచాయతీలను పంచాయతీ కార్యదర్శులు నెట్టుకు వస్తున్నారన్నారు.

గ్రామపంచాయతీ కార్యదర్శులు పై భారం తగ్గాలంటే ప్రతి ఆవాసానికి మిషన్ భగీరథ తాగునీరు సరఫరా కావాలని ఆ దిశగా మిషన్ భగీరథ అధికారులు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మిషిన్ భగీరథ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఉపాధి హామీ పథకంలో ప్రహరీ గోడల నిర్మించేలా ప్రతిపాదన లను సిద్ధం చేయాలని ఎంఈఓ సత్యనారాయణరావు ను ఆదేశించారు. కొంగోడు, అంసన్పల్లి వసరం తండాలో రెవెన్యూ అటవీ శాఖల మధ్య వివాదంతో రైతులకు గతంలో పట్టాలు ఇచ్చినప్పటికీ ఇంకా రైతులు పంటలు సాగు చేసుకోవడం లేదని వెంటనే ఆ సమస్య పరిష్కరించేలా చర్య తీసుకోవాలని తాసిల్దార్ శ్రీనివాసచారికి ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా బేగం, డిప్యూటీ తహసిల్దార్ నాగవర్ధన్ , ఎంపీ ఓ కృష్ణవేణి, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## డ్రగ్సును తరిమికొట్టండి : ఇన్స్పెక్టర్ నరేష్

**అమీన్ పూర్, సెప్టెంబర్ 25, (జనం సాక్షి)**



యువత విద్యార్థులు మత్తు పదార్థాలు (డ్రగ్స్)కు దూరంగా ఉండాలని అమీన్పూర్ ఇన్స్పెక్టర్ నరేష్ హెచ్చరించారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), మంజీర విజ్ఞాన కేంద్రం సంఘాల ఆధ్వర్యంలో అమీన్ పూర్ మున్సిపాలిటీ పటేల్ గూడలోని ఇష్ట కళాశాలలో గురువారం మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా సదస్సు నిర్వహించారు. ఈ సదసుకు ముఖ్యఅతిథిగా అమీన్ పూర్ ఇన్స్పెక్టర్ నరేష్ హాజరై మాట్లాడుతూ మత్తు పదార్థాలు వాడే నిందితులను ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని ఆయన హెచ్చరించారు. డ్రగ్స్ కు అలవాటు పడితే జీవితాలు నాశనమైతాయని ఆయన అన్నారు. డ్రగ్స్ సంబంధించిన సమాచారం ఏమాత్రం ఉన్న పోలీసులకు చేరవేయాలని ఆయన సూచించారు. డ్రగ్స్ పట్ల ప్రభుత్వం కఠినంగా ఉందని, కఠినమైన ఉన్నాయన్నారు. యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఇష్ట విద్యాసంస్థల చైర్మన్ కార్తీక్, సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు రాజయ్య మాట్లాడుతూ యువత ఎదుర్కొంటున్న సవాళ్లలో డ్రగ్స్ ఒకటిని అన్నారు. డ్రగ్స్‌కు అలవాటు పడితే మన జీవితాలతో పాటు కుటుంబంలో సభ్యులందరి జీవితాలు నాశనమవుతాయని అన్నారు.



డ్రస్సుకు అలవాటు పడిన వాళ్ళ జీవితాలు మధ్యలోనే ఆగిపోతాయని వారు హెచ్చరించారు. డ్రగ్స్ నుంచి యువత విముక్తి పొందాలని, డ్రగ్సురహిత సమాజ నిర్మాణం కోసం అందరు పాటు పాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. డ్రగ్స్ కు అలవాటు పడిన యువత దేశ అభివృద్ధికి సాధ్యం కావట్లేదని, దేశం ముందుకు పోదని వారు అన్నారు. డ్రగ్స్ కు అలవాటు పడితే ఆరోగ్యాలు క్షీణిస్తాయని, లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుందని అన్నారు. కుటుంబాలు చిన్న బిన్నం అవుతాయని హెచ్చరించారు. జీవితంలో అనుకున్న ఆశయాలను సాధించలేరని అన్నారు. యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ అరికట్టడంలో విద్యార్థులు, యువత, సంస్థలు, సంఘాలు అందరూ కలిసి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అర్జున్, ఎం.వి.కె కన్వీనర్ అర్జున్, న్యాయవాది విజయ్, కళాశాల డీన్ ప్రవీణ్, ప్రిన్సిపల్ వాణి,సంసెన్, శ్రీనివాస్, సుదర్శన్ రెడ్డి, కళాశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## రాయితీపై వ్యవసాయ పరికరాలు

**రేగోడ్, సెప్టెంబర్ 25 (జనంసాక్షి):** రైతులకు కావలసిన వ్యవసాయ పరికరాలను రాయితీపై ప్రభుత్వం అందిస్తుందని రేగోడ్ మండల వ్యవసాయ అధికారి జావీద్ తెలిపారు. ఈ సంద ర్భంగా వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ 2025-26 ఆర్థిక సంవత్స రానికి గానూ రాయి తీపై వ్యవసాయ పరికరాలను అందించడానికి దరకా స్తు ప్రక్రియ ప్రారంభం అయిందని తెలిపారు.

**ఎంపిక విధానం :** ధరకాస్తు దారులు ధరకాస్తు చేసుకున్న అనం తరం మండల స్థాయిలో నియమించిన కమిటీ సమక్షంలో లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని, కమిటీకి కన్వీనర్‌గా మండల వ్యవసాయాధికారి మరియు మెంబర్లుగా తహసీల్దారు, ఎంపిడిఓలు వ్యవహరిస్తా రని తెలిపారు. కావలసిన వారు ఈనెల 29 తేదీ దరఖాస్తు చేసుకోవచ్చని జావీద్ తెలిపారు.

## తనయ కోసం రంగంలోకి తండ్రి



కీలక పాత్ర పోషించారు. ప్రచారంలో త్రిష మాట్లాడిన విధానం ప్రజల్లో ఉత్సాహం నింపింది. దీంతో సంగారెడ్డి జిల్లాలో త్రిష కు మంచి ఆదరణ ఉంది. ఆందోల్ నియోజకవర్గం లో మంత్రి దామోదర్ రాజనర్సింహకు మంచి పట్టు ఉండడంతో ఈసారి సంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ గెలుపు నల్లేరుపై



నడకల ఉంటుందని సంగారెడ్డి జిల్లా ప్రజలు అనుకుంటున్నట్లు తెలుస్తోంది. సంగారెడ్డి జిల్లాలో ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే ఆర్థిక సహాయం అందించి ఆదుకొంటూ త్రిష ప్రజలకు దగ్గరయింది. ముఖ్యంగా యువతకు ఆమె చేసే సామాజిక కార్యక్రమాలు ఆకట్టుకొన్నాయి. త్రిష జడ్పిటిసిగా విజయం సాధించి జడ్పీ చైర్మన్ బాధ్యతలు చేపట్టడం ఖాయమని సంగారెడ్డి ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం

### - డిసిహెచ్ఎస్ ఎండి షరీఫ్

**జోగిపేట సెప్టెంబర్ 25 (జనం సాక్షి)**

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి డిసిహెచ్ఎస్ ఎండి షరీఫ్ అన్నారు ఆయన గురువారం నాడు జోగిపేట ఏరియా ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని డాక్టర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. 150 పడకల ఆసుపత్రి నిర్మాణం త్వరగా పూర్తి చేసేందుకు మంత్రి కృషి ప్రశంసనీయమన్నారు. అలాగే 24 గంట లు ల్యాబ్ సౌకర్యం ఉంచాలని పేర్కొన్నారు. అనంతరం డాక్టర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో పేషెంట్లకు 24 గంటలు మెరుగైన సేవలు అందిం చాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ సౌజన్య, డ్యూటీ డాక్టర్లు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛత హీ సేవలో అందరూ భాగస్వామ్యం కావాలి




**మొగుడంపల్లి, సెప్టెంబర్ 25 (జనం సాక్షి) :** మొగుడంపల్లి మండల కేంద్రంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాక్సుధ్ పేర్కొన్నారు.గురువారం అధికారులతో కలిసి పరిశు ద్ద కార్మికులు స్వయం సహాయక సంఘాల సభ్యులు, తదితరులతో కలిసి పరిసరాలను పరిశుభ్రం చేసారు.శుభ్రతను ఒక రోజు పనిగా కాకుండా అలవాటు చేసుకోవాలని, అది ఆరోగ్యం కోసం అత్యంత ముఖ్యమని ఈ సందర్భంగా మాక్సు ధ్ పేర్కొన్నారు. ఎంపీడీవో మహేష్ మాట్లాడుతూ పరిశుభ్రమైన గ్రామాలు నిర్మించుకోవడమే స్వేచ్ఛతాహి సేవ లక్ష్యం. కార్యక్రమంలో ప్రతి ఒక్కరి భాగస్వా మ్యం అవసరం అన్ని అన్నారు. పంచాయతీ కార్యదర్శి మారుతి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో చెత్త సమస్యను నివారించడానికి ప్రజల సహకారం అత్యంత అవసరం. అధికారులు మాత్రమే కృషి చేస్తే ఫలితం ఉండదు.ప్రతి ఇంటి,ప్రతి కుటుంబం బాధ్యత వహించాలన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సంజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## 26న వీరనారి చాకలి ఐలమ్మ జయంతి

### - కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్, సెప్టెంబర్ 25 (జనం సాక్షి):** తెలంగాణ ప్రభుత్వ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలోని సమా వేశ మందిరంలో ఈనెల 26వ తేదీ ఉదయం 10: 30 గంటలకు ప్రభుత్వం వీరనారి చాకలి ఐలమ్మ, ఈనెల 27న కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిలను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతి నిధులు కులస్తులు ఇతర కుల సంఘాల నాయకు లు, జిల్లా అధికారులు సిబ్బంది తప్పనిసరిగా హాజరై విజయవంతం చేయాలన్నారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సంగారెడ్డి టౌన్ సెప్టెంబర్ 25 (జనం సాక్షి)**

సంగారెడ్డి నియోజకవర్గం సీఎంఆర్‌ఎఫ్ లబ్ధిదారులకు సంగారెడ్డి నియోజక వర్గ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తన క్యాంపు కార్యాలయంలో గురువారం చెక్కుల ను అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి నియోజక వర్గం సంగారెడ్డి కంది కొండాపూర్ మండలసీఎంఆర్‌ఎఫ్ లబ్ధిదారులు 61 మందికి రూ.14 28 500 రూపాయల అందజేశామని అన్నారు. మధ్యవర్తు లు లేకుండా నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల మంజూరుకు దరఖాస్తు చేసుకోవాలని, అధికారం లేకున్న నేను సంగారెడ్డి ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యను నా సమస్యగా భావించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా అన్నారు. కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ జడ్పీటీసీ లు కొండల్ రెడ్డి, పాండు పట్టణ కార్యదర్శి నర్సింలు, మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, విఠల్, చక్రపాణి, వివిధ మండలాల మాజీ సర్పంచులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గ్రూప్-1లో మెరిసిన మెదక్ బిడ్డ

- డీఎస్పీ ఉద్యోగానికి ఎంపికైన దొంత నిశ్రిత

- తొలి ప్రయత్నం లోనే విజయతీరాలకు

**మెదక్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 25 (జనం సాక్షి):**

ఏదైనా సాధించాలనే తపన పట్టుదలతో పాటు తగిన విధంగా శ్రమిస్తే లక్ష్యాన్ని సాధించవచ్చని మెదక్ కు చెందిన దొంత నిశ్రిత నిరూపించింది. టీజీపీఎస్సీ ప్రకటించిన గ్రూప్-1 ఫలితాల్లో డీఎస్పీ ఉద్యోగానికి ఎంపికైంది. సివిల్స్ లక్ష్యంగా కోచింగ్ తీసుకున్న ఆమె టీజీ పీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 పరీక్ష రాసి 502.5 మార్కులతో డీఎస్పీ ఉద్యోగం సాధించింది. డీఎస్పీ ఉద్యోగం సాధించడం పై నిశ్రితకు కుటుంబ సభ్యులు, బంధువులు, పట్టణవాసులు శుభాకాంక్షలు తెలిపారు.



**నిశ్రిత కుటుంబ నేపథ్యం..**

మెదక్ పట్టణానికి చెందిన దొంత నరేందర్ శిరీష దంపతులకు ఏకైక కుమార్తె నిశ్రిత తండ్రి నరేందర్ నీటి పారుదల శాఖలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తుండగా.. తల్లి శిరీష గృహిణి.

**విద్యభ్యాసం..**

నిశ్రిత ఆరో తరగతి వరకు హైదరాబాదులోని బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్, పదో తరగతి వరకు మెదక్ గీతా హై స్కూల్ లో, హైదరాబాద్ లోని నారాయణ ఐఏఎస్ అకాడమీలో ఇంటర్, ఢిల్లీలోని లేడీ శ్రీరామ్ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసింది. సివిల్స్ లక్ష్యంగా కోచింగ్ తీసుకున్న ఆమె తొలి ప్రయత్నం లోనే విజయతీరాలకు చేరింది.

**పట్టుదలతో లక్ష్యాన్ని చేరుకోవాలి : నిశ్రిత**

ఎవరైనా అనుకున్న లక్ష్యానికి చేరుకోవాలంటే పట్టుదలతో చదవాలి. నేను గ్రూప్స్ ప్రిపేర్ అవుతున్నప్పుడు ఎన్ని కష్టాలు ఎదురైనా వెనుకడుగు వేయలేదు. కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో సివిల్ నా లక్ష్యంగా ముందుకు సాగాను. కానీ డీఎస్పీగా ఉద్యోగం సాధించాను. బాధితులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తా.. అవకాశమిస్తే సివిల్స్ సాధిస్తా.

## దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సదాశివపేట సెప్టెంబర్ 25(జనం సాక్షి)**

దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో నాలుగవ రోజు గురువారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ దుర్గాదేవి కృపతో ప్రజలందరూ సుఖసంతో షాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు ,మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు : ఏవో

**పాపన్నపేట, సెప్టెంబర్ 25 (జనంసాక్షి):**

మండలంలోని ఆయా కులాలకు చెందిన అర్హత కలిగిన రైతులు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు పొందేందుకు ఏవో కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని వ్యవసాయ అధికారి పి. నాగమాధురి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాటరీ స్ప్రేయర్స్,పవర్ ప్లేయర్స్,రోటవేటర్స్, సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్ వంటి వాటి కోసం



దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. అర్హత గల రైతులు ఈ నెల 29 లోగా తమ ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్,బ్యాంక్ అకౌంట్ జిరాక్స్,రెండు పాస్ పోర్ట్ ఫోటోలు జతచేసి పాపన్నపేట మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో సమర్పించాలని,ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## పోక్సో కేసులో నిందితుడికి 20 ఏండ్ల జైలు శిక్ష

- తీర్పు వెల్లడించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ

**శివ్వంపేట సెప్టెంబర్ 25 జనంసాక్షి:**

పోక్సో కేసులో చండి గ్రామానికి చెందిన నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.15 వేలు జరిమానను జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ గురువారం తీర్పు విలువరించారు. ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చండి గ్రామానికి చెందిన ఎంచర్ల దుర్గయ్య 58 చేసిన నేరానికి గాను అతనిపై 2023లో శివ్వంపేట పోలీస్ స్టేషన్ లో పోక్సో చట్టం సెక్షన్ ద్వారా అప్పటి ఎస్ఐ కేసును నమోదు చేసినట్లు తెలిపారు. పోక్సో కేసులో దుర్గయ్యకు వ్యతిరేకంగా వచ్చిన అభియోగాల ప్రకారం ప్రధాన నిందితుడు ఎంచర్ల దుర్గయ్యకు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.15 వేలు జరిమానా విధిస్తూ గురువారం మెదక్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ తీర్పును విలువరించినట్లు ఎస్ఐ తెలిపారు

## ఎస్వీఎస్ పరిశ్రమలో మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి నష్టపరిహారం

**పటాన్చెరు సెప్టెంబర్ 25(జనం సాక్షి) :** కార్మిక నాయకుడిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి నియోజకవర్గంలోని కార్మికులకు అండగా నిలుస్తూ వారి భవిష్యత్తుకు అండగా నిలుస్తున్నారు. తాజాగా గుమ్మడిదల మండలం మంబాపూర్ పరిధిలోని ఎస్వీఎస్ రెఫకాప్ పరిశ్రమలో దినసరి కూలీగా పనిచేస్తున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అభిషేక్ (21) రెండు రోజుల క్రితం ప్రమాదవశాత్తు మృతి చెందాడు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.. పరిశ్రమ ప్రతినిధులతో చర్చించారు. నిరుపేద కుటుంబం నుండి వచ్చిన మృతుడు అభిషేక్ కుటుంబానికి పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



నిబంధనలకు విరుద్ధంగా అసంఘటితరంగ కార్మికులతో ప్రమాదకర విధులు అప్పగించడం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే జీఎంఆర్ సూచన మేరకు.. మృతుని కుటుంబానికి 25 లక్షల రూపాయల నష్టపరిహారంతో పాటు అంత్యక్రియలకు లక్ష రూపాయలు అందించేందుకు యాజమాన్యం అంగీకరించింది. ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని పరిశ్రమలలో విధులు నిర్వర్తిస్తున్న లక్షలాదిమంది అసంఘటితరంగా కార్మికుల సంక్షేమానికి యాజమాన్యాలు కట్టుబడి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంజయ్ సింగ్, పరిశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రతి నిత్యం .. జాగ్రత్తగా ఉండాలి

మెదక్ డిఎస్పీ ప్రసన్నకుమార్

**పాపన్నపేట, సెప్టెంబర్ 25 (జనంసాక్షి) :**

శాంతిభద్రతల పరిరక్షణ కోసం కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమం నిర్వహించినట్లు మెదక్ డిఎస్పీ ప్రసన్నకుమార్ తెలిపారు. నార్సింగి గ్రామంలో గురువారం ఉదయం పలు ఇండ్లను పోలీసులు తనిఖీలు నిర్వహించి,శాంతిభద్రతల పరిరక్షణకు పలు సూచనలు చేశారు. డిఎస్పీ మాట్లాడుతూ.. గ్రామాలలో శాంతి భద్రతల కోసం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు 100 మంది పోలీసులతో ఈ తనిఖీ లు నిర్వహించామన్నారు. గ్రామంలో ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సరైన పత్రాలు లేని 65 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు సరైన పత్రాలు అందజేసి వాహనాలు తీసుకెళ్లాలని తెలిపారు. తనవి కాని దాని పై ఆశపడితే మోసపోతారని, సమాజంలో వివిధ రకాల మోసాలు జరుగుతున్నాయని అను క్షణం జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుండి గుర్తు తెలియని వ్యక్తులు గంజాయి తో పాటు డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలతో యువతను పెడదారి పెట్టిస్తున్నారని వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. బాలికలను ప్రేమ పేరుతో మోసాలు చేస్తే కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. మెదక్ గ్రామీణ సీఐ రాజశేఖర్, అల్లాదుర్గం సీఐ రేణుక రెడ్డి,మెదక్ పట్టణ సిఐ మహేష్ తో పాటు ఎస్ఐ లు శంకర్,ప్రవీణ్ రెడ్డి,రాజేష్,సత్యనారాయణ,హైమద్,నరేష్,ప్రత్యేక బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఏ పండుగ, పబ్బం వచ్చినా ఆర్థికంగా చెప్పుకోదగ్గ ధనవంతుడు కాకపోయినా లక్షలు ధారబోస్తారు. సాధారణ జనంతో కలిసి సంబరాల్లోనూ ముందుంటారు. బోనాలయినా.. దసరా ఉత్సవాలైనా హెూరెత్తిస్తారు. శివరాత్రి పర్వదినాన జాగారం, పూజలు, రాత్రిపూట సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తారు. స్వయంగా శివభక్తుడైన జగ్గారెడ్డి.. భజన కార్యక్రమాలలో పాటలు పాడుతూ భక్తిపారవశ్యంలో మునిగిపోతారు. రంజాన్ సందర్భంగా తన నియోజకవర్గంలోని ముస్లింలకు ఇచ్చే ఇఫ్తార్ విందు గురించి మాటల్లో చెప్పలేము. అంత గ్రాండ్‌గా ఏర్పాట్లు ఉంటాయి. ఇలా ప్రతీ విషయంలో జగ్గారెడ్డి అంటే ఒక రేంజ్‌లో హడావిడి ఉంటుంది. పొలిటికల్ లీడర్‌గా ఉంటూ ఎప్పటికప్పుడు తన మార్క్ స్టైల్‌తో పబ్లిక్‌ను ఆకట్టుకుంటారు జగ్గన్న..! - సంగారెడ్డిప్రతినిధి (జనంసాక్షి)



# ది రియల్ లీడర్ జగ్గన్న

## దానంలో కర్ణుడు.. ఆపదలో ఆపద్బాంధువు

- ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా ముందు తానే..
- ఆయన మానవత్వం ఎందరికో స్ఫూర్తి
- కష్టం అంటూ వెళ్తే అక్కడికక్కడే న్యాయం
- ప్రజలు బాగుండాలనుకునే నైజం ఆయనకే సొంతం
- నిరుపేద కుటుంబాలకు లక్షలాది రూపాయలు సహకారం



1986లో భారతీయ జనతా పార్టీ తరపున సంగారెడ్డి పురపాలక సంఘం కౌన్సిలర్‌గా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి, 1995లో సంగారెడ్డి పురపాలక సంఘం చైర్మెన్ అయ్యారు. 2004లో జరిగిన శాసనసభ ఎన్నికలలో సంగారెడ్డి శాసనసభ నియోజకవర్గం నుంచి తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ తరపున 12వ ఆంధ్రప్రదేశ్ శాసనసభ పోటీచేసి తన సమీప ప్రత్యర్థి అయిన భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కె. సత్యనారాయణపై 17,676 ఓట్ల మెజారిటీతో గెలుపొందాడు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరాడు. 2009లో కాంగ్రెస్ పార్టీ తరపున మళ్ళీ 13వ ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఎన్నికై 2012 నుంచి 2014 మధ్య ప్రభుత్వ విప్‌గా పనిచేశాడు. 2014 శాసనసభ ఎన్నికలలో సంగారెడ్డి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీచేసి టీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ చేతిలో 29,814 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యాడు. 2014లో లోక్‌సభ ఎన్నికలకు ముందు భారతీయ జనతా పార్టీలో చేరి ఆ పార్టీ తరపున మెదక్ లోక్‌సభ నియోజకవర్గం నుండి పోటీచేసి తెరాస చేతిలో ఓడిపోయారు. మెదక్ ఎంపీగా పోటీచేసి ఓడిపోయిన తరువాత 2015లో తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరాడు. 2018 శాసనసభ ఎన్నికలలో సంగారెడ్డి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీచేసి టీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ పై 2,522 ఓట్ల మెజారిటీతో గెలుపొందాడు. ఆయన 2018లో శాసనసభలో పబ్లిక్ ఎస్టిమేట్స్ కమిటీ (పీఈసీ) సభ్యుడిగా ఉన్నాడు. తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని పూర్తి చేసేందుకుగాను టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ 2025 జులై 7న ఏర్పాటు చేసిన ఇంఛార్జ్‌లలో భాగంగా జయప్రకాశ్ రెడ్డిని ఉమ్మడి హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జ్‌గా నియమించాడు.

### మాట కఠినం.. మనసు వెన్న

జగ్గారెడ్డి మాస్ లీడర్ అనే పేరు ఉంది. దానికి తగ్గట్టుగానే మాస్ మాటలుంటాయ్.. కానీ మనసు మాత్రం వెన్నలాంటిది. కష్టం అంటే తన గడపతొక్కితే వారి కన్నీరుని తుడిచే ఆపద్బాంధువుడతాడు. తన సాయం వర్ణనాతీతం. సంగారెడ్డి నియోజకవర్గం తాళ్లపల్లి గ్రామానికి చెందిన హరికృష్ణ ప్రసాద్ గత కొంతకాలంగా క్యాన్సర్‌తో బాధపడుతున్న విషయం తెలుసుకుని జూన్ 19న 10 లక్షల రూపాయలు అందించారు. బ్రెస్ట్ క్యాన్సర్‌తో పోరాడుతున్న సోమేశ్వర్‌వాడకు చెందిన రాణెమ్మకు జూన్ 9న రూ.4 లక్షలు అందించి అండగా నిలబడ్డారు. కర్ణాటకకు చెందిన కిషన్ పవర్, శాంతాబాయి దంపతులు గత 15 ఏళ్లుగా కంది మండలంలో నివాసం ఉండగా.. వారి చిన్నకుమారుడు కంటిచూపు నిమిత్తం రూ.10 లక్షలు అందించారు. సదాశివపేటకు చెందిన ఆమనికి ఏప్రిల్ 22న రూ.10 లక్షల నగదును అందజేశారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం పెనుగొండ గ్రామానికి చెందిన సుష్మ అనారోగ్యానికి గురికావడంతో రూ.3 లక్షల ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటారు జగ్గారెడ్డి. ఇలా ఇబ్బందుతున్నవారు జగన్న దగ్గరకు వెళ్లిన ప్రతి ఒక్కరికీ ఖాళీ చేతులతో పంపించకుండా తోచిన సాయం చేసి తోడుంటున్నారు.





### ఆడపిల్లల పెండ్లికి ఆర్థికంగా..

సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్టైలే వేరు. ఆయన ఏం మాట్లాడినా.. ఏం చేసినా ప్రత్యేకమే. పాలిటిక్స్ పై మాత్రమే కాకుండా.. గత కొన్నేళ్లుగా ఆయన సేవా కార్యక్రమాలపై ఫుల్ ఫోకస్ పెట్టారు. కార్యకర్తలకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని ఎన్నో కార్యక్రమాల్లో మాట్లాడారు. మన కార్యకర్తలు, వారి కుటుంబాలు అందరూ బాగుండాలని కోరుకుంటారు. ఎవరికి క్యాన్సర్ సమస్య ఉన్నా ఆదుకుంటానంటూ హామీనిస్తాడు. కార్యకర్తల కుటుంబాల్లో ఆడపిల్లల పెండ్లికి ఆర్థికంగా ఆదుకుంటానని ప్రకటించారు కూడా. ఏ కార్యక్రమాల్లో పాల్గొన్న అమ్మానాన్నలను మంచిగా చూసుకోవాలని, అప్పులు చేయకండని, గంజాయి అలవాటు ఉంటే మానుకోవాలని వేడుకుంటారు.

### ఏ వార్ ఆఫ్ లవ్ జగ్గారెడ్డి

జగ్గారెడ్డి సినీ రంగ ప్రవేశం చేస్తున్నారు. ఏ వార్ ఆఫ్ లవ్ అనే చిత్రంలో తాను ప్రత్యేక పాత్ర పోషిస్తున్నట్టు జగ్గారెడ్డి వెల్లడించారు. ఈ చిత్రానికి వడ్డి రామానుజం కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం వహిస్తున్నాడు. 'జగ్గారెడ్డి ఏ వార్ ఆఫ్ లవ్'లో స్పెషల్ రోల్‌లో నటిస్తున్నారు. ఆయన ఒరిజనల్ క్యారెక్టర్‌కు ఈ సినిమాలోని రోల్ అద్దం పట్టనుందని పలువురు అంటున్నారు. కాగా జయలక్ష్మి సినిమాస్ అనే సొంత బ్యానర్‌పై స్వయంగా ఆయన ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఉగాది పర్వదినాన ఈ మూవీకోసం హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ప్రత్యేక ఆఫీస్ కూడా ప్రారంభించారు. అయితే సంగారెడ్డిలో ఆయన అభిమానులు కార్యకర్తలే కాకుండా అన్నివర్గాల ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. ఇప్పటివరకూ రాజకీయాల్లో దూసుపోతున్న ఆయన, సినిమాల్లో ఏ విధంగా రాణిస్తారోనని కాంగ్రెస్ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారింది. వచ్చే ఏడాదికల్లా మాస్ లీడర్ జగ్గారెడ్డిని తెరపై చూడొచ్చు.